# కరీంనగర్ వార్త

మంగళవారం 20, డిసెంబర్ 2022 | 16 పేజీలు




## నేడు వేములవాడలో
# మంత్రి కేటీఆర్ పర్యటన



**వేములవాడ, ప్రభాతవార్త :** నేడు వేములవాడలో రాష్ట్ర మున్సిపల్ ఐటీశాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పర్యటించనున్నారు. పట్టణంలో విటిడి ఆధ్వర్యంలో 20 కోట్లు, 52 కోట్లతో ఆర్అండ్బి ఆధ్వర్యంలో రోడ్ల మరమ్మతులకు సంబంధించిన తెలంగాణ చౌక్‌లో భూమిపూజ చేయనున్నారు. ఉదయం 11.30 నిమిషాలకు రుద్రంగి గ్రామంలో కేజీబీవీ స్కూల్ ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం వేములవాడ పట్టణంలో మహాలింగేశ్వర ఫంక్షన్ హాల్‌లో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు.



## సయోధ్య కుదిరేది ఎప్పుడు..
# రోడ్డు విస్తరణ జరిగేదెప్పుడు

**సిరిసిల్ల, ప్రభాతవార్త :** సిరిసిల్ల పట్టణంలోని రహదారి విస్తరణ అంశం సంశయంగా మారింది... రోడ్డు విస్తరణ పనులు ఒక సంవత్సరన్న నుండి కొనసాగుతూనే ఉంది. పట్టణం చుట్టూ ఉన్న ఫస్ట్ బైపాస్ నుండి సెకండ్ బైపాస్‌కు అంతర్గత రోడ్డు లింకేజీ కోసం రోడ్డు వెడల్పును చేస్తున్న మున్సిపల్ అధికారులు. పట్టణంలోని వెంకంపేట ప్రభుత్వ పాఠశాల నుండి పాత బస్టాండ్ నేతన్న విగ్రహం వరకు 1.5 కిలోమీటర్ల రహదారి విస్తరణ కోసం సిరిసిల్ల మున్సిపల్‌కు రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.2 కోట్ల రూ.50 లక్షల రూపాయలు మంజూరు చేసింది. దీంతో అభివృద్ధి పనులను మొదలు పెట్టారు. మున్సిపల్ అధికారులు మొదటగా 60 ఫీట్ల రోడ్డు వెడల్పు గా నిర్ణయించారు.



వెంకంపేట, సర్దార్ నగర్ వార్డు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 40 ఫీట్లతో వెనకకు జరుగుతామని ప్రజలు ముందుకు వచ్చారు. వారి గృహాలను వారే రోడ్డు విస్తరణ కోసం కూల్చివేసుకుని సెట్ బ్యాక్ జరిగారు. మున్సిపల్ అధికారులు మురుగు కాల్వల పనులు మొదలు పెట్టారు. పాత బస్టాండ్ నుండి అంబేద్కర్ నగర్ పెద్ద మోరీ వరకు రోడ్డు విస్తరణ కోసం గతంలో అధికారులు సర్వే నిర్వహించారు.

2వ పేజీలో

## మార్చి 15 నుండి ఇంటర్మీడియెట్
# వార్షిక పరీక్షలు
### ఉత్తర్వులు జారీ చేసిన ఇంటర్ బోర్డు



2లో...

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త, డిసెంబర్ 19**

ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షలు 2023, మార్చి 15 నుండి నిర్వహించనున్నట్లు సోమవారం ఇంటర్ బోర్డు అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. మార్చి 15న ప్రథమ సంవత్సరం తెలుగు, 16న ది ్వతీయ సంవత్సరం తెలుగు పరీక్ష నిర్వహించనున్నారు. 17న ఇంగ్లీష్ -1, 18న ఇంగ్లీష్ పేపర్ - 2, 20న, గణితం పేపర్ - 1ఎ, బోటనీ పేపర్-1, పొలిటికల్ సైన్స్ పేపర్-1, 21న గణితం పేపర్ - 2ఎ, బోటనీ పేపర్ - 2, పొలిటికల్ సైన్స్ పేపర్ - 2, 23న గణితం పేపర్ - 1బి, జువాలజి పేపర్ -1, హిస్టరీ పేపర్ - 1, 24న గణితం పేపర్-2బి, జువాలజి పేపర్-2, హిస్టరీ - 2, 25న ఫిజిక్స్ పేపర్-1, ఎకనామిక్స్ పేపర్ - 1, 27న ఫిజిక్స్-2, ఎకనామిక్స్ పేపర్ - 2, 28న కెమిస్ట్రీ పేపర్ - 1, కామర్స్ పేపర్ - 1, 29న కెమిస్ట్రీ పేపర్ - 2, కామర్స్ పేపర్ - 2 నిర్వహించనున్నారు.

## రోజుకు 2.3లక్షల టన్నులు తగ్గకుండా
# బొగ్గు ఉత్పత్తి జరపాలి
### సింగరేణి సిఅండ్ఎండి నడిమెట్ల శ్రీధర్
### జిఎంలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సిఅండ్ఎండి

**గోదావరిఖని, ప్రభాతవార్త:** 70 మిలియన్ల వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలంటే ఇప్పటి నుంచి ప్రతి రోజుకు 2.3లక్షల టన్నులకు తగ్గకుండా ఉత్పత్తి, రవాణా చేయాలని సింగరేణి సిఅండ్ఎండి ఎన్.శ్రీధర్ అన్ని ఏరియాల జిఎంలకు సూచించారు. రానున్న వంద రోజుల సమయం చాలా కీలకమైందని, ప్రతీ నిమిషాన్ని సద్వినియోగ పరుచుకుంటూ బొగ్గు ఉత్పత్తి చేయాలని సోమవారం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి ఆయన అన్ని ఏరియాల జిఎంలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశానిర్ధేశం చేశారు.




2వ పేజీలో

## తెలంగాణ రాష్ట్ర సాధనలో
# జర్నలిస్టులదే ప్రధాన పాత్ర



8వ పేజీలో...

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి
### జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వర పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను అదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి 19 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను అధికారుల సమన్వయంతో పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

2 లో..



# సయోధ్య కుదిరేది ఎప్పుడు..రోడ్డు విస్తరణ జరిగేదెప్పుడు

మొదటి పేజీ తరువాయి...

పెద్ద బజారు వ్యాపారులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చే రోడ్డు విస్తరణ కోసం తమ గృహాలను కొలగొట్టుకుంటామని అధికారులకు తెలిపారు. అయినా ఇంకా వ్యాపారులు ముందుకు రాకపోవడంతో రోడ్డు విస్తరణ పనులు ముందుకు సాగడం లేదు. ప్రతినిత్యం పెద్ద బజారు నుంచి మార్కెట్ వరకు రద్దీతో ఉండే రహదారిని త్వరగా విస్తరణ చేస్తే ప్రజలకు ట్రాఫిక్ సమస్యల గురించి విముక్తి కలిగే అవకాశం ఉంది. రోడ్డు విస్తరణ కోసం ముందుకు రాకపోతే మున్సిపల్ అధికారులే వచ్చి రోడ్డు విస్తరణ కార్యక్రమం చేస్తామని మునిస్పల్ అధికారులు తెలిపారు. తొందరగా ప్రజలు ముందుకు వచ్చి విస్తరణ కోసం సహకరించాలని మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య కోరారు.



# మార్చి 15 నుండి ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షలు

మొదటి పేజీ తరువాయి...

ఈ పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు రోజుకొక పరీక్ష చొప్పున నిర్వహించనున్నారు. జనరల్, ఒకేషనల్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు 2023, ఫిబ్రవరి 15 ను ండి మార్చి 2 వరకు నిర్వహించనున్నట్లు సదరు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్నాయి. ఎథిక్స్ అండ్ హ్యూమన్ వ్యాల్యూ పరీక్ష 2023, మార్చి 4న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించనున్నారు. ఎన్విరాన్‌మెంట్ ఎడ్యుకేషన్ పరీక్ష మార్చి 6న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి





మొదటి పేజీ తరువాయి...

ప్రజ సమస్యలపై అధికారులు వెంటనే స్పందించాలని పరిష్కరం బాధ్యత ఉందని అన్నారు. దివ్యాంగుల వద్దకు వెళ్లి దరఖాస్తులను స్వీకరించి అధికారులకు అదేశించారు. రెవెన్యూ సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలని అన్నారు. ధరణి సమస్యలను అధికారుల సమన్వయంతో సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఈ ప్రజావాణిలో అర్‌డివో టి శ్రీనివాస్, వేములవాడ అర్‌డివో పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రోజుకు 2.3లక్షల టన్నులు తగ్గకుండా బొగ్గు ఉత్పత్తి జరపాలి

మొదటి పేజీ తరువాయి...

వర్షాల వల్ల కలిగిన నష్టాన్ని రానున్న వంద రోజుల్లో పూడ్చుకుంటూ ఉత్పత్తి లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలని, ఈ నెలలో గత 18 రోజులుగా సగటున 2.15లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, అంతే పరిమాణంలో బొగ్గు రవాణా చేయగలిగామని, అలాగే రికార్డు స్థాయిలో ఒక రోజున 15.4లక్షల క్యూబిక్ మీటర్ల ఓబిని తొలగించినట్లు తెలిపారు. రోజుకు కనీసం 16లక్షల క్యూబిక్ మీటర్ల ఓబి తొలగించేలా జిఎంలు చొరవ చూపాలని సూచించారు. రానున్న రోజుల్లో 17లక్షల క్యూబిక్ మీటర్ల ఓబి తొలగించడానికి పూర్తి సానుకూలాంశాలు ఉన్నాయని చెప్పారు. సమావేశంలో కొత్తగూడెం నుంచి డైరెక్టర్లు ఎస్.చంద్రశేఖర్ రెడ్డి, ఎన్.బలరాం, డి.సత్యనారాయణ రావు, కార్పొరేట్ జిఎం సిహెచ్.నర్సింహ రావులు పాల్గొనగా, హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి అడ్వైజర్ మైనింగ్ డిఎన్.ప్రసాద్, ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ కోల్‌మూవ్‌మెంట్ జె.అల్విన్, కార్పొరేట్ జిఎంలు ఎం.సురేష్, కె.సూర్యనారాయణ పాల్గొన్నారు. ఆర్జీ 1 నుంచి జిఎం కల్వల నారాయణ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.




# టెన్త్‌లో వందశాతం ఫలితాలు సాధించి జిల్లాను మొదటిస్థానంలో నిలపాలి

-జిల్లా విద్యాశాఖాధికారి కె.రాము

**జనగామ టౌన్, డిసెంబరు19 ప్రభాతవార్త :** పదవ తరగతిలో విద్యార్థులు వందశాతం ఫలితాలు సాధించి జనగామ జిల్లాను మొదటిస్థానంలో నిలిపేవిధంగా ఉపాధ్యాయులు సైనికుల్లా పనిచేయాలని జిల్లా విద్యాశాఖాధికారి కె.రాము సూచించారు. జిల్లాకేంద్రంలోని ఏకశిల బీఈడీ కళాశాలలో సోమవారం జిల్లా విద్యా సమీక్షా సమావేశానికి జిల్లా మానిటరింగ్ అధికారి బి.శ్రీనివాస్ అధ్యక్షత వహించగా డీఈవో రాము ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మన జిల్లా విద్యార్థులు చురుగ్గా విద్యావికాసానికి గాను ఉపాధ్యాయులు అందుకు అనుగుణంగా పాఠ్యాంశ భోధనలో మెళకువలు పాటించాలన్నారు. సమిష్టి కృషిఫలితంగానే పదవతరగతి ఫలితాలలో మొదటి ర్యాంకులో నిలుపాలని ఈసందర్భంగా ఆదేశించారు. అలాగే ఈనెల 28వ తేదీన ప్రతీ మండలంలో టీఎల్ఎం మేళాలు నిర్వహించాలని ఆదేశించారు. ఎఫ్ఎల్ఎన్-3లో బబుల్స్ ఆధారంగా విద్యార్థులను అందుకు సన్నద్ధం చేయాలని కోరారు. ఒక ప్రణాళికాబద్దంగా బోధనాభ్యాసన ప్రక్రియలు నిర్వహించేలా ఉపాధ్యాయులు దృష్టిసారించాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో కోర్సు కోఆర్డినేటర్ మల్లికార్జున్, డీసీఈబీ సెక్రటరీ చంద్రభాను, ఎంఈవో భగవాన్, ఎ.శ్రీనివాస్, ఎంఎన్‌వోలు, సీఎన్‌వోలు, ఎఫ్ఎల్ఎన్ ఆర్టీలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## యువత స్వయం ఉపాధి వైపు

# అడుగులు వేయాలి

### వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



**జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :** యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేస్తూ, సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ, ముందుకు సాగాలని, పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి అన్నారు. జగిత్యాల రూరల్ మండలం తిప్పన్నపేట బైపాస్ రోడ్డులో కాంగ్రెస్ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి బండారి మధు ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రారంభించారు. కొత్త బస్టాండ్ వద్ద బేకరిని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసిన బండారు మధును జీవన్‌రెడ్డి అభినందించారు. యువత అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ, ఉపాధి పొందాలని అన్నారు.

## 24న పౌరహక్కుల సంఘం యాభై ఏండ్ల పండుగ




**జగిత్యాల,ప్రభాతవార్త :** ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ ప్రస్థానంలో 49 ఏండ్లు పూర్తి చేసుకొన్న పౌరహక్కుల సంఘం 50 ఏండ్ల వసంత ప్రస్థానాన్ని పురస్కరించుకొని ఈ నెల 24న గుంటూరులో ప్రారంభ సభను జరుపుకుంటునట్లు ఆ సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోశాధికారి పొగుల రాజేశం అన్నారు. సోమవారం జగిత్యాల ప్రెస్‌క్లబ్‌లో ప్రకటన విడుదల చేశారు. ప్రజలే చరిత్ర నిర్మాతలని పౌరుల హక్కుల పరిరక్షనే లక్ష్యంగా గత 49 ఏండ్లుగా పౌరహక్కుల సంఘం పనిచేస్తోందన్నారు. 50వ ఏట అడుగుపెడుతున్న సందర్భంలో పౌరహక్కుల సంఘం ప్రాధాన్యతను రెండు రాష్ట్రాల ప్రజలకు తెలిపేందుకు ఈనెల 24న గుంటూర్‌లో 50 వసంతాల ప్రారంభ సభను నిర్వహిస్తున్నట్లు రాజేశం పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజలు, కార్మికులు, కర్షకులు, విద్యార్థులు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు, పౌరహక్కుల సభ్యులు విధిగా హాజరై విజయవంతం చేయాలని రాజేశం కోరారు. ఆయన వెంట ఆ సంఘ సభ్యులు కడ రాజన్న ఉన్నారు.

## గ్రామ పంచాయతీల నూతన భవనాలకు నిధుల మంజూరుపై సర్పంచుల హర్షం

**జగిత్యాల,ప్రభాతవార్త :** జగిత్యాల నియోజకవర్గానికి కొత్తగా ఏర్పడ్డ గ్రామ పంచాయతీలకు, శిథిలావస్తలో ఉన్న పాత గ్రామ పంచాయతీ భవనాలకు మొత్తం 40 గ్రామ పంచాయతీలకు దాదాపు 10 కోట్ల రూపాలయలను మంజూరు కాగా నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, ముఖ్యమంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన జగిత్యాల సర్పంచుల ఫోరం అధ్యక్షులు చెరుకు జాన్, సర్పంచులు, నాయకులు.



# ప్రతి దళిత కుటుంబానికి దళితబంధు అమలు చేయాలి

### - అసెంబ్లీ అకౌంట్స్ కమిటీ సమావేశంలో శ్రీధర్‌బాబు



మంథని - ప్రభాతవార్త

హుజూరాబాద్ నియోజకవర్గంలో ఇచ్చిన తరహాలో మంథని నియోజకవర్గంలోని ప్రతి దళిత కుటుంబానికి దళితబంధును అందించాలని మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు కోరారు. సోమవారం అసెంబ్లీ అకౌంట్స్ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఆయన అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి దళితకుటుంబానికి దళితబంధు ఇచ్చి దళితులకు చేయూతనందించాలన్నారు. నియోజకవర్గానికి కేవలం 200 లేదా 500 కాకుండా ప్రతి కుటుంబానికి దళితబంధు ఇవ్వాలన్నారు. అదేవిధంగా ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన భూమి కొనుగోలు సంబంధించిన ఎల్‌పిఎస్ స్కీం ద్వార వ్యవసాయ ఆదారిత జీవించటానికి భూమి కొనుగోలు చేసి ప్రభుత్వం అందించా లన్నారు.కాలేదని చట్టం ప్రకారం సెటిలైట్ ప్రతిపాదన తీసుకుని చాలా మంది అర్హులుగా లేరని అటవీ అధికారులు చాలా మందిని అనర్హులుగా ప్రకటిస్తున్నారని ఆయన అన్నారు. ఫారెస్టు భూమి బౌండరీపేరుతో అటవీశాఖ అధికారులు ఇబ్బం దులు పెడుతున్నారని ఈ అంశాన్ని పున: పరిశీలించి సమస్యను వెంటనే పరిష్కరించా లన్నారు. అదేవిధంగా మంథని మున్సిపాలిటిలో నూతన డంప్‌యార్డు నిర్మాణానికి, సెంట్రల్ డ్రైనేజీతో పాటు రోడ్డు వెడల్పునకు నిధులు కేటాయించాలని ఆయన మున్సిపల్ శాఖ అధికా రులను కోరారు. ఇదిలా ఉండగా ప్రతినెల నిర్వహించాల్సిన పిఏసి సమావేశం 10నెలలు జరగక పోవటాన్ని ఆయన అధికారులను ప్రశ్నించారు. అన్ని శాఖలకు సంబంధించిన ప్రతి అంశాన్ని పిఏసిలో చర్చించాలని పిఏసి సమావేశం ప్రతినెల నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

## సెస్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి భూంపల్లి రాఘవరెడ్డి కి కాంగ్రెస్ పార్టి మద్దతు

ప్రభాత వార్త ఇల్లంతకుంట



ఇల్లంతకుంట మండలంలో జరగబోయే సెస్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి భూంపల్లి రాఘవరెడ్డి కి సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పసుల వెంకటి తెలిపారు సెస్ ఓటర్లందరని ఆలోచించి స్వతంత్ర అభ్యర్థి బ్యాట్ గుర్తు పై వేసి అత్యదిక మెజరీటితో గెలిపించాలని కోరుతున్నరు ఈ కార్యక్రమంలో జిల్ల ఉపాద్యక్షుడు చిట్టి ఆనందరెడ్డి ఐరెడ్డి మహేందర్ రెడ్డి మాజి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంతగిరి బాలపోచయ్య మువజన కాంగ్రెస్ నియెజకవర్గ అధ్యక్షుడు వినయ్ కుమార్ మైనర్టీ అధ్యక్షుడు జమాల్ విజయ్ బడుగు లింగం ప్రసాద్ రమణ రెడ్డి నగెష్ మల్లేశం మామిడి నరేష్ నరేందర్ రెడ్డి వీరేశం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గోన్నారు

## ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్ సమావేశాలలో ప్రవేశపెట్టాలి

ప్రభాతవార్త,గంగాధర



ఎస్సీ వర్గికరణ బిల్లును వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాలలో ప్రవేశపెట్టాలని ఎంఆర్‌పిస్,ఎంఎస్‌పిస్ జిల్లా కన్వినర్ల్ బెజ్జంకి అనిల్ చిలుముల రాజయ్యలు అన్నారు. గంగాధర మండల కేంద్రంలో నియోజకవర్గం ఇంచార్జి తరికొండ శంకర్ ఆద్వర్యంలో వర్గికరణపై సోమవారం మహాదీక్ష చేపట్టారు. గత 28 సంవత్సరాలుగా ఉదద్యమం జరుగుతుందని అన్నారు.వర్గికరణపై అన్ని రాజకీయ పార్టిలు మద్దతు తెలుపుతున్న బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు.వెంటనే బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్దత కల్పించాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంఇఎఫ్ జాతీయ నాయకులు నర్సయ్య,నాయకులు అంజయ్య, రాజేందర్, కొమురయ్య,స్వామి,ఎల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికను వేధించిన వ్యక్తిపై కేసు నమోదు

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం కు చెందిన ఓ మైనర్ బాలికను తను ప్రేమిస్తున్నానని వేధింపులకు గురిచేసి, పెండ్లీ చేసుకుంటానని ఇంట్లో నుండి రాకుంటే చంపుతానని బెదిరించినందుకు గాను బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు జగిత్యాల మండలం హుస్నాబాద్ గ్రామానికి చెందిన అశోక్ (25) అనే వ్యక్తిపై సోమవారం కేసు నమోదు చేసినట్లు మల్యాల ఎస్ఐ చిరంజీవి తెలిపారు.

## నియోకవర్గం సుభిక్షంగా ఉండాలి-పుట్ట మధు

రామగిరి,డిసెంబర్19,ప్రభాతవార్త



మంథని నియోకవర్గం పాడి, పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలు సుభిక్షంగా ఉండాలని జిల్లా పరిషత్తు చైర్మెన్ పుట్ట మధుకర్ సోమవారం పూజలను నిర్వహించారు. వివరాల్లోకి వేళ్ళితే మండలంలోని రామయ్యపల్లి గ్రామంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు శేంకేషి రవీందర్ నిర్వహించిన అయ్యప్ప పడిపూజల్లో జిల్లా పరిషత్తు చైర్మెన్ పుట్ట మధుకర్ ముఖ్య అతిథిగా పాల్గోన్నారు. ఈపూజల్లో పాల్గోన్న ఆయన అయ్యప్పస్వామి ఆశీర్వాదంతో మంథని నియోకవర్గం పాడి, పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలు సుభిక్షంగా ఉండాలని జిల్లా పరిషత్తు చైర్మెన్ పుట్ట మధుకర్ సోమవారం పూజలను నిర్వహించారు. ఆయన వేంట ఏఎంసీ చైర్మెన్ పూదరి సత్యనారాయణ గౌడ్, తదితర నాయకులున్నారు.

## ప్రభుత్వ భూమి నుంచి మొరం అక్రమంగా ట్రాక్టర్ ట్రిప్పుల చొప్పున విక్రయం

### -విక్రయిస్తున్న అధికార పార్టీ నాయకులపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు ఫిర్యాదు

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



ఇబ్రహీం పట్నం మండలం లోని అమక్కపేట గ్రామ రెవెన్యూ శివారులోని సర్వే నెం.338 ప్రభుత్వ భూమిలో నుంచి మొరంను అక్రమంగా అమ్ముకుంటున్న అధికార పార్టీ నాయకులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ అమ్మక్కపేట గ్రామా నికి చెందిన జిల్లపల్లి దిలిప్ తహసీల్దార్ మహేశ్వర్‌కు సోమవారం ఫిర్యాదు పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా దిలిప్ మాట్లాడుతూ సర్వే నెం.338 గల ప్రభుత్వ భూమి నుంచి అమ్మక్కపేట గ్రామానికి చెందిన కొంతమంది అధికార పార్టీ నాయకులు, జె.సి.బిలతో అక్రమంగా మొరం తీస్తు ట్రాక్టర్ ట్రిప్పుల చొప్పున విక్రయించుకుంటున్నారాని, ఇలా అక్రమంగా ప్రభుత్వ భూమి నుంచి మొరం ఎందుకు తీస్తున్నారాని ప్రశ్నించగా...విక్రయించగా వచ్చిన డబ్బుతో క్రీడా ప్రాంగణం అభివృద్ధి చేస్తామని ఇట్టి అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం లేదని చెబుతూ అక్రమాలకు పాల్పడుతున్నారాని తెలిపారు. ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ భూమి నుంచి జెసిబితో మొరం తీస్తూ ట్రిప్పుల చొప్పున విక్రయిస్తున్న అధికార పార్టీ నాయకులపై చర్యలు తీసుకోవాలని, జెసిబి, ట్రాక్టర్‌లను సీజ్ చేయాలని ఇచ్చిన ఫిర్యాదు పత్రంలో పేర్కొన్నారు.

# నేరాలు-దారుణాలు

## మళ్ళీ అక్రమ ఇసుక తరలింపు షురూ

రామగిరి,డిసెంబర్19,ప్రభాతవార్త



మండలంలోని వివిధ గ్రామాల్లోకి అక్రమంగా ట్రాక్టర్లో ఇసుకను తరలిస్తూ ప్రభుత్వ ఆదాయంకు గండి కొడుతున్నారు. వివరాల్లోకి వేళ్ళితే గోపాల్‌పూర్, గుంజ పడుగు, ఖమ్మంపల్లి తదితర గ్రామాల్లోంచి నిత్యం తెల్లవారు జామున 3గంటల ప్రాంతంలో ప్రభుత్వ ఆదాయంకు గండి కొడుతూ అక్రమ ఇసుకను ట్రాక్టర్లో తరలిస్తున్నారు. దీంతో ప్రభుత్వ వచ్చే ఆదాయం అక్రమార్కుల జేబుల్లోకి వెళ్తుంది, అదే విధంగా మండలంలోని వివిధ గ్రామాల్లో అవసరం ఉన్నవారి అవసరాన్ని అసరా చేసుకుంటూ పేద ప్రజల నుంచి ట్రాక్టర్ ట్రిప్‌పై అధికంగా దోచుకుంటున్నారు. ఈ అక్రమ ఇసుక తరలింపుపై సంబంధిత అధికారులు ప్రత్యేక నిఘాతో అక్రమ ఇసుకను ట్రాక్టర్లో తరలిస్తున్న ట్రాక్టర్లను గుర్తించి చర్యలు తీసుకోవాలి పలువురు కోరుతున్నారు.

## పని చేయని చేతి పంపు

రామగిరి, డిసెంబర్19,ప్రభాతవార్త



రామగిరి మండలం సెంటీనరీకాలనీ తెలంగాణ చౌరస్తాలో గల చేతిపంపు పని చేయ్యడం లేదు. దీంతో షాపింగ్ మాల్ నిర్వహులు, ప్రయాణికులు ఇబ్బదులు పడుతున్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలం సెంటీనరీకాలనీ తెలంగాణ చౌరస్తాలోని (సింగరేణి సంస్థ ఆర్జీ3 ఆధీనంలోని) షాపింగ్ మాల్ నిర్వహులు, ప్రయాణికుల అవసరాల దృష్ట్యా గతంలోనే చేతి పంపును ఏర్పాటు చేశారు. అయితే ఇది గత రెండేళ్లపైగా వివిధ కారణాలతో పని చేయకపోవడంతో షాపింగ్‌మాల్ నిర్వహులు, ప్రయాణికులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. మరీ ఇప్పటికైనా దీనిని రిపేర్ చేయింస్తారో, లేకా షాపింగ్‌మాల్ నిర్వహులు, ప్రయాణికులు ఇబ్బదుల దృష్ట్యా, అవసరాలను గుర్తించి నూతన చేతిపంపును వేయింస్తారో, వేచి చూడాలి.

## ఎలుకల మందు తాగి వృద్ధురాలు ఆత్మహత్య

కోనరావుపేట,ప్రభాతవార్త

కోనరావుపేట మండలం ధర్మారం గ్రామానికి చెందిన పొట్ట మల్లయ్య (80) అనే వృద్ధురాలు ఎలుకల మందు తాగి ఆత్మహత్య చేసినట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం..మల్లయ్య కొద్ది రోజులుగా అనారోగ్య కారణాల వల్ల ఇబ్బందులు పడు తుందన్నారు. ఆరోగ్యం సహకరించక పోవడంతో జీవితం పై విరక్తి చెందిన మల్లవ్వ ఇంట్లో ఉన్న ఎలుకల మందు ఆదివారం ఆత్మహత్యయత్నం చేసుకున్నట్లు తెలిపారు. గమనించిన కుటుంబ సభ్యులు సిరిసిల్ల ఏరియా ఆస్పత్రికి తర లించి చికిత్స అందించారని అన్నారు. సోమవారం మల్లవ్వ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. కొడుకు బాలయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమాకాంత్ పేర్కొన్నారు.



## అయ్యప్ప మండల పూజకు బయలుదేరిన ఓదెల అయ్యప్ప స్వాములు

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండల కేంద్రంలో అయ్యప్ప స్వాములు 41వ రోజు భక్తిశ్రద్ధలతో ఉపవాస ఒక్కపొద్దులతో అయ్యప్ప స్వామి దీక్ష చేసి ఇరుముడి కట్టుకుని అయ్యప్ప మండల పూజకు సోమవారం బయలుదేరారు. ఈ సందర్భంగా కరీంనగర్‌కు చెందిన ఎన్ఎం గురుస్వామి కుమారుడు మనీ గురుస్వామి, 23 మంది అయ్యప్ప భక్తులకు ఇరుముడి కట్టారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాముల వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గౌడ సంఘం జిల్లా నాయకులు పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ తీర్థల కుమార్, ఓదెల శ్రీ మల్లిఖార్జున స్వామి జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి, పాత అయ్యప్ప స్వాముల, శ్రేయోభిలాషులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సెస్ ఎన్నికల్లో బిసీలకు సముచిత స్థానాలు

**- బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులకు మద్దతు**
**- బిసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు**



*సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 19, ప్రభాతవార్త :*
సెస్ ఎన్నికల్లో బిసీలకు బిఆర్ఎస్ పార్టీ సముచిత స్థానాలు కేటాయించడం పట్ల బిసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు హర్షం ప్రకటించారు. సోమవారం సిరిసిల్లలో బిసీ సంక్షేమ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం బిసీ భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సెస్ ఎన్నికల్లో మొత్తం 15 స్థానాలకు 8 స్థానాలను బిఆర్ఎస్ కేటాయించిందన్నారు. సెస్ ఎన్నికల్లో బిసీలకు రిజర్వేషన్‌లు లేకున్న అధిక స్థానాలు కేటాయించిన మంత్రి కెటిఆర్‌కు హన్మాండ్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నెల 12న హైదరాబాద్‌లో మంత్రి కెటిఆర్‌ను కలిసి సెస్ ఎన్నికల్లో రిజర్వేషన్‌లు లేవని పార్టీ పరంగా బిసీలకు అధిక స్థానాలు ఇవ్వాలని కోరడం జరిగిందన్నారు. బిసీలకు మెజారిటీ స్థానాలను కేటాయించి నందున బిఆర్ఎస్ పార్టీ మద్దతు ఇస్తున్న అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నాయకులు రాపెల్లి రమేశ్, ఎలూరి చంద్రకాంత్, వీరబోయిన మల్లేశ్ యాదవ్, కందుకూరి రామగౌడ్, బండారి బాల్‌రెడ్డి, కంచర్ల రవి గౌడ్, అనిల్, శ్రీనివాస్, కంచర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం కమీషనరేట్‌లో బహిరంగ వేలం

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.*



రామగుండం సిపి ఎస్.చంద్రశేఖర్ రెడ్డి ఆదేశాలతో పోలీస్ వాహనాల పాత స్పేర్ పార్ట్స్, టైర్స్, బ్యాటరీస్, ఉపయోగించిన ఇంజిన్ ఆయిల్‌ను ఈ నెల 22న పోలీస్ కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్ ఆవరణలో బహిరంగ వేలం వేయనున్నట్లు డిసిపి అడ్మిన్ అఖిల్ మహాజన్ ఒక ప్రకటన లో తెలిపారు. కమీషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలకు చెందిన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని చెప్పారు. మరింత సమాచారం కోసం ఆర్ఐ మధూకర్‌ను 7901126902, 8712656616కు సంప్రదించా లని ఆయన సూచించారు.

## రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలి

**- ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

*వేములవాడ, ప్రభాతవార్త :*
రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. వేములవాడ మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ హయాంలో మెట్ట ప్రాంతాల్లో విద్యుత్ వినియోగాన్ని మెరుగుపరిస్తేనే సాగునీటికి అవకాశం మెరుగుపరచగలమనే భావనతో గతంలో డివిజన్‌గా ఉన్న సిరిసిల్లకు ఏవిధమైన సాగునీరు సౌకర్యం లేకపోవడంతో బావులపైన ఆధారపడి ఉన్న క్రమంలో కోఆపరేటీవ్ సెస్ అనే సహకార సంస్థను ఏర్పాటు చేసి విద్యుత్ కొనుగోలు చేసి ఈ ప్రాంత ప్రజలకు, రైతులకు విద్యుత్ సౌకర్యాన్ని కల్పించేందుకు ప్రయోగాత్మకంగా చేపట్టగా వందశాతం ఫలితాన్ని ఇచ్చిందన్నారు. ఆనాడు విద్యుత్ ట్రానా న్స్ఫర్మర్ అవసరం పడితే 24 గంటల్లో ట్రానా న్స్ఫర్మర్ సమకూర్చే అవకాశాలు ఉండేవని, విద్యుత్ కనెక్షన్ కావాలంటే గంటల్లో కనెక్షన్ అందించే అవకాశాలు ఉండేవన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత విద్యుత్ మరింత మెరుగుపడుతుందని భావించడం జరిగిందన్నారు. 2004లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మెరుగైన విద్యుత్‌ను అందించారన్నారు. రైతులు ప్రజలు ఇదంతా గమనించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను అందించాలన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులకు మెరుగైన విద్యుత్ అందించేలా కృషిచేస్తామన్నారు.

## విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ

*చందుర్తి, ప్రభాతవార్త :*



చందుర్తి మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ పాఠశాలలో చైర్మన్ గుర్రం మధు కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రత్యేక అధికారి కల్పన చేతుల మీదుగా విద్యార్థులకు దుప్పట్లను, కార్పెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మధు మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందన్నారు. పాఠశాలలో సోలార్ వాటర్ హీటర్, శుద్ధజల ప్లాంట్ మంజూరు చేసిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, ఎంపీపీ, జడ్పీటీసీలు, ఆయా గ్రామాల బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## రైతు డిక్లరేషన్‌పై గ్రామాల్లో గడపగడపకు కాంగ్రెస్

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



రాహుల్ గాంధీ వరంగల్‌లో చేసిన రైతు డిక్లరేషన్‌ను గ్రామాల్లోని ప్రతి రైతుకు చేరేలా ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో రామగుండం నియోజక వర్గంలోని గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సోమవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఐఎన్‌టియుసి సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ గుమ్మడి కుమారస్వామి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పొట్యాల గ్రామంలో గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ రైతుడ డిక్లరేషన్‌ను గ్రామంలోని రైతులకు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింహ రెడ్డి, సిద్ధంశెట్టి రాజమౌళి, ధర్మపురి, కాంపెల్లి సమ్మయ్య, వడ్డెపల్లి దాస్, గడ్డం క్రిష్ణ, టైసన్ శ్రీనివాస్, కచకాయల సదానందం, దేవి భూమయ్య, బర్ల మనోహర్, సాగర్, గుండేటి శ్రీనివాస్, ఎట్టం క్రిష్ణ, జగన్మోహన్, అల్లావుద్దీన్, రాజయ్య, సత్యనారాయణ తదితరులున్నారు.

## మద్యం, మనీతో ఓటర్లను కొనలేరు

**- ప్రతాప రామకృష్ణ**

*ముస్తాబాద్, ప్రభాతవార్త :*



సెస్ ఎన్నికలలో బీజేపీ పార్టీ బలపరిచిన అభ్యర్థికి మద్దతు పలకడానికి ముస్తాబాద్ వచ్చిన పార్టీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రతీ ఎన్నికలలో మద్యం మనీతో ఓటర్లను కొనట్లు ఈ ఎన్నికల్లోను కొందామని అనుకుంటున్నారని కానీ విలక్షణమైన తీర్పును ఇవ్వడానికి ముస్తాబాద్ ఓటర్లు సిద్ధంగా ఉన్నారని, ఎవరు మభ్యపెట్టినా ఎలాంటి ప్రలోభాలకు గురిచేసినా ఓటర్లు మా పార్టీ బలపరిచిన అభ్యర్థి మట్ట వెంకటేశ్వర్‌రెడ్డి బ్రష్ గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తారని అన్నారు. ప్రజల పక్షాణ నిలబడి ప్రశ్నించే నాయకుడి కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు కాబట్టి ప్రశ్నించే తత్వం పోరాడే తత్వం కలిగిన బీజేపీ పార్టీ బలపరిచిన అభ్యర్థి మట్ట వెంకటేశ్వరరెడ్డి బ్రష్ గుర్తుపై ఓటు వేసి గెలిపించడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు కస్తూరి కార్తీక్‌రెడ్డి, జిల్లా ఇంచార్జ్ గంగాడి మోహన్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కరేడ్ల మల్లారెడ్డి, ఏళ్ళగిరి, చిట్నేని శ్రీనివాసరావు, చర్లపెల్లి సుధాకర్‌రెడ్డి, పలువురు బిజెపి నాయకులు, కార్యక్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల వార్త

## మంథని మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షునిగా క్రాంతికుమార్

*మంథని - ప్రభాతవార్త*



మంథని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అద్యక్షునిగా మంథని మున్సిపల్‌లోని బోయిని పేటకు చెందిన పోతరవేని క్రాంతి కుమార్ ఎన్నికైనట్లు జిల్లా సహకార అసిస్టెంట్ రిజిస్టర్ ఎన్నికల అధికారి డి.సుమిత్ర ప్రకటించారు. ఈ మేరకు సోమవారం ఆమె అధికారికంగా ప్రకటించారు. అదేవిధంగా ఉపాధ్యక్షునిగా నరెడ్ల కిరణ్, కార్యదర్శిగా గుండా రాజు, డైరక్టర్లుగా అంకరి కుమార్, కుంట బద్రి, గుండా సాగర్, గుండా రాజు, బయ్య రాజేశ్, సిలివేరి భూమయ్య ఎన్నికైనట్లు ఆమె ప్రకటించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అద్యక్షుడు పోతరవేని క్రాంతికుమార్ మాట్లాడుతూ తనపైన నమ్మకంతో అధ్యక్షునిగా ఎన్నుకున్న సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మత్స్యకారుల అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తానని తెలిపారు.

## సింగరేణిలో ఉద్యోగం ఓ వరం లాంటిది

**- ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్**

*యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.*



ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రైవేట్ ఉద్యోగానికే విపరీతమైన కాంపిటేషన్ ఉన్న తరుణంలో సింగరేణిలో ఉద్యోగం ఓ వరం లాంటిదని ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ అన్నారు. ఆర్జీ 2 పరిధిలోని 10 మంది డిపెండెంట్లకు మంజూరైన కారుణ్య నియామకపు ఉత్తర్వులను స్థానిక జిఎం కార్యాలయం ఆవరణలో జిఎం ఎ.మనోహర్ సోమవారం అందజేశారు. ఇందులో 9 మందిని ఆర్జీ 1 ఏరియాకు, ఒక మహిళను ఆర్జీ 2 ఏరియాకు పోస్టింగ్ ఇస్తూ ఆర్డర్స్ ఇచ్చినట్లు తెలిపారు. సీనియర్ల వద్ద పనిలో నైపుణ్యాలను మెరుగు పరుచుకుంటూ కంపెనీ పురోభివృద్ధికి పాటు పడాలని ఈ సందర్భంగా ఆయన నూతన ఉద్యోగులకు సూచించారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, ఏరియా ఇంజనీర్ రాధాక్రిష్ణ రావు, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, సీనియర్ పర్సనల్ అధికారి వంశీధర్, జిఎం ఆఫీస్ ఫిట్ సెక్రటరీ చిప్ప సత్యనారాయణ తదితరులున్నారు.

## శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామిని దర్శించుకున్న రాష్ట్ర ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ రాజేషం గౌడ్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



తెలంగాణ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ జి.రాజేశం గౌడ్ కుటుంబ సభ్యు లతో కలిసి విజయ వాడ ఇంద్రకీలాద్రి మీద వేంచేసియున్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి పథంలో నడుస్తూ ప్రజలందరూ సుఖ శాంతులతో వర్థిల్లాలని అమ్మవారిని కోరు కోవడం జరిగింది. అనంతరం వేద పండితులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందించారు.

# జగిత్యాల వార్త

# కళ్యాణ లక్ష్మి చెక్కు డబ్బులకై ఎదురుచూపులు

## 5 సంవత్సరాలు గడుస్తున్నా అందని చెక్కు
## ప్రభుత్వ కార్యాలయాల చుట్టు తిరిగినా ఫలితం శూన్యం

సారంగాపూర్,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి పథకాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఈ పథకం ద్వారా మంజూరైన చెక్కులను లబ్దిదారులకు నేరుగా అందిస్తున్న విషయం తెలిసిందే.కాగా కళ్యాణ లక్ష్మి చెక్కు డబ్బులు 5 సంవత్సరాలు గడుస్తున్నా ఓ మహిళకు అందని ద్రాక్షగా మిగిలింది.ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగిన ఫలితం లేదని ఆ మహిళ వాపోయింది.జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామానికి చెందిన నాతరి పోషవ్వ కూతరు సుష్మితకి 2018 సంవత్సరంలో వివాహం జరిగింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణ లక్ష్మి పథకం కొరకు 2018 లో ధరఖాస్తు చేసుకున్నారు. సంవత్సరం తర్వాత చెక్కు సాన్షెన్ అయి డబ్బులు వచ్చినట్లు చూపించింది, కానీ ఆమె అకౌంట్లో జమ కాలేదు.కళ్యాణ లక్ష్మి చెక్కు డబ్బులు అందలేదని స్థానిక తహాశీల్దార్ కార్యాలయానికి వెళ్లి ఆర్జీ చేసుకుంది.అందులో బ్యాంక్ ఐఎఫ్ఎస్సి కోడ్ తప్పుగా నమోదు అయిందని, దానిని సరిచేయాలని,పై అధికారులకు పంపించామని తెలిపారు. జగిత్యాల రెవెన్యూ డివిజన్ కార్యాలయమునకు వెళ్లి అక్కడి అధికారులను కళ్యాణ లక్ష్మి గురించి అడుగగా వారు బ్యాంక్ అకౌంట్ స్టేట్మెంట్



అడిగారు,కాగా 5 సంవత్సరాల బ్యాంక్ స్టేట్మంట్ అధికారులకు చూపించింది.కానీ ఏ తప్పిదం వల్ల చెక్కు డబ్బులు వస్తలేవో నిర్ధారణ అవ్వట్లేదని అధికారులు నాతరి పోషవ్వకు తెలిపారు.సదరు మహిళ మాత్రం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ,కళ్యాణ లక్ష్మి చెక్కు డబ్బులు వస్తాయనే ఆశతో ఎదురు చూస్తోంది.

**కళ్యాణలక్ష్మి డబ్బులు ఇప్పించండి**

1.నాతరి పోషవ్వ,రేచపల్లి గ్రామం

5 సంవత్సరాల క్రితం కళ్యాణ లక్ష్మి పథకానికి ధరఖాస్తు చేసుకున్నాము.ఇప్పటి వరకు నాకు చెక్కు అందలేదు,నా ఖాతాలో డబ్బులు జమకాలేదు.త్వరగా చెక్కును అందేటట్లు చేయాలని అధికారులను కోరుతున్నాను.

## మహిళ సంఘం నిధుల స్వాహాపై కలెక్టర్‌కు ఫిర్యాదు

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలోని మహిళ సంఘంలో నిధుల స్వాహా పై జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతికి ఫిర్యాదు చేసినట్లు నాయకులు తెలిపారు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో సంఘవి గ్రామ సమైక్య సంఘంలో నిధుల స్వాహాకు పాల్పడిన సీఏ కవిత పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. కాగా నిధులు సొంతానికి వాడుకోని తప్పు చేసినట్లు అధికారులు చేపట్టిన విచారణలో తెలినప్పటికి సీఏ పై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, స్త్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ వసంత, ఏపీఎం దేవరాజుల పై కూడాచర్యలు తీసుకోవాలని,నిధులు దుర్వినియోగం చేసిన సీఏ కవితను విధుల నుంచి తొలగించాలనిఫిర్యాదు చేసినట్లు మాజీ సర్పంచ్ కచ్చకాయల బాలరాజు, మాజీ ఎంపీటీసీ శ్రీరామోజీ ప్రేమల, ఉప్పుల గంగయ్య, సుంకరిరెడ్డి, బాధనేని కనకయ్యలు తెలిపారు.

## వ్యాసరచన పోటీల్లో గొల్లపల్లి కళాశాల విద్యార్థుల ప్రతిభ

గొల్లపల్లి,ప్రభాతవార్త :



సత్యసాయి సేవ సమితి,జాతీయ సేవా పథకం జగిత్యాల జిల్లా శాఖ నిర్వహించిన కళాశాల స్థాయి వ్యాసరచన పోటీలలో గొల్లపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల జాతీయ సేవా పతక విద్యార్థులు ప్రతిభను కనబరిచారు.21వ శాతాబ్దములో మానవతా విలువగల పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించగా గొల్లపల్లి కళాశాల సిఇసి ద్వితీయ సంవత్సరం విద్యార్థి ముద్దం శివ గణేష్ ప్రథమ స్థానంలో నిలువగా,హెచ్ఇసి ప్రథమ సంవత్సరం విద్యార్థి తూర్పటి ఉమ ద్వితీయ స్థానాన్ని సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఏనుగుల మల్లయ్య ఒక ప్రకటనలో తెలిపారు.జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్ విద్యార్థులకు బహుమతులు అందజేశారు.కళాశాల విద్యార్థులు వ్యాసరచన పోటీలో బహుమతులు సాధించడం పట్ల కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## పాలిటెక్నిక ద్వితీయ సంవత్సరంలో ప్రవేశం కోసం దరఖాస్తుల ఆహ్వానం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ఐటిఐలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు పాలిటెక్నిక్ ద్వితీయ సంవత్సరంలో ప్రవేశం కోసం దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్, కన్వీనర్ ఎ.నర్సింహాచారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సులో చేరేందుకు ఈ నెల 7ఎంపిక ఐటిఐ మార్కులు, మెరిట్ ప్రాతిపదికన జరుగుతుందని, ఈ కోర్సుకు సంబంధించిన పరీక్షలు ఈ నెల 10 నుంచి 12 వరకు నిర్వహించబడుతాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని ఆయన సూచించారు.

## పౌర హక్కుల సంఘం పోస్టర్ ఆవిష్కరణ

సారంగాపూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలో పౌర హక్కుల సంఘం ఆధ్వర్యంలో గుంటూరులో జరిగే పౌర హక్కుల మహా సభ 50వ వసంతాల పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. పౌర హక్కుల సంఘం నాయకులు మాట్లాడుతూ గుంటూర్ ఈ నెల 24 జరిగే 50 వసంతాల సభను విజయవంతం చేయాలన్నారు. విద్యార్థులు, కార్మికులు, కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోశాధికారి పోగుల రాజేశం,కడారి రాజన్న,తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ సేవాదళం మండల అధ్యక్షులు ఎన్నిక

ఎలిగేడు,ప్రభాతవార్త :

కేసీఆర్ సేవాదళం మండల అధ్యక్షులు ఎన్నిక సోమవారం కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొద్దుల లక్ష్మణ్ పర్యవేక్షణలో ఎన్నుకున్నారు. కేసీఆర్ సేవాదళం పెద్దపల్లి యూత్ అధ్యక్షుడుగా బొద్దుల సాయినాథ్ కలవేని సదయ్య పెద్దపల్లి మండల అధ్యక్షుడిగా అమరగాని శ్రీనివాస్,జూలపల్లి మండల ప్రెసిడెంట్‌గా గుండ్లపల్లి శ్రీనివాస్,ఓదెల మండల ప్రెసిడెంట్గా రాయలవేణి శ్రీనివాస్,ఎలిగేడు మండల ప్రధాన కార్యదర్శిగా దర్శనాల శివకుమార్,కేసీఆర్ సేవా దలయం హనుమంతునిపేట గ్రామశాఖ అధ్యక్షునిగా గన్నమనేని దర్శనాల శివకుమార్,కేసీఆర్ సేవాదళం హనుమంతునిపేట గ్రామశాఖ అధ్యక్షునిగా గన్నమనేని సృజనలను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు బొద్దల లక్ష్మణ్ మాట్లాడుతూ కేసీఆర్ సేవాదళం కార్యకర్తలు ప్రజా సేవే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవాదళం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు దండే వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి చాతర్ల కాంతయ్య, జూలపల్లి డిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ జెట్టి సతీస్‌లు పాల్గొన్నారు.

## అంబేద్కర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



పెద్దపల్లి పట్టణంలోని 25వ వార్డులో సోమవారం అంబేద్కర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి హాజరై పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమతా రెడ్డి, టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు బొంకూరి శంకర్, కౌన్సెలర్ కార్తీక్, అంబద్కేర్ కమిటీ చైర్మన్ బొంకూరి కైలాసం, నరేందర్, రమేష్, సుధాకర్, ఆరెపల్లి పున్న స్వామి, సుధాకర్, నర్సయ్య, ఉదయ్, చంద్రగిరి ఉదయ్, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలున్నారు.

## జిల్లా అథ్లెట్ పోటీలలో ఇల్లందకుంట జెడ్‌పిహెచ్‌ఎస్‌కు ద్వితీయ స్థానం

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్‌నేషనల్ స్కూల్ కరీంనగర్ వారు ఈనెల 17న నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెట్ పోటీలలో ఇల్లందకుంట జెడ్‌పిహెచ్‌ఎస్‌కు చెందిన ఏడవ తరగతి విద్యార్థి కందాల సాయి కృష్ణ 12 సంవత్సరాల విభాగంలో 60 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం సాధించి సిల్వర్ మెడల్‌ను సాధించగా, 14 సంవత్సరాల విభాగం 100 మీటర్ల పరుగు పందెంలో తొమ్మిదవ తరగతి విద్యార్థులు టి.రసజ్ఞ, ఆదిత్యలు పార్టిసిపేషన్ సర్టిఫికేట్స్‌ను పొందారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.సాంబయ్య తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు సిహెచ్.వేణు, కె.శంకర్, జి.వెంకటరాజం, మారుతీ ప్రసాద్, ఎమ్.స్వామి, నాగరాజు, ఎమ్.సమ్మిరెడ్డి, శ్రీదేవి, కె.మల్లయ్య, కె.సత్యనారాయణ, పీఈటి రాజు, గ్రామ సర్పంచ్ శ్రీలత, ఎమ్‌పిటీసి విజయ లు విద్యార్థులను అభినందించారు.

## సిఐటియు రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి

గోదావరిఖని, ప్రభాతవార్త.



డిసెంబర్ 21 నుంచి మూడు రోజుల పాటు సిద్ధిపేటలోని డిగ్రీ కాలేజీ గ్రౌండ్‌లో జరిగే సిఐటియు తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయాలని సిఐటియు అనుబంధ రామగుండం ఇండస్ట్రీలయ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు గీట్ల లక్ష్మారెడ్డి, నాంసాని శంకర్‌కార్మికులకు పిలుపునిచ్చారు. సోమవారం ఎన్టీపీసీ ఏరియాలో రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని కార్మికులు, కర్షకులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు దండ రాఘవ రెడ్డి, ఎండి.యాకుబ్, కాదాసి మల్లేష్, వి.శ్రీనివాస్, ఎం.రాంసత్యనారాయణ, భూమయ్య, నాగభూషణం, కార్మికులున్నారు.

మెటుపల్లి వార్త

# యువత చెడు వ్యసనాలకు బానిసలు కావొద్దు

**-శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే చర్యలు**
**-అపరిచితులు కనిపిస్తే పోలీసుల సమాచారం అందించాలి**
**-ప్రజల రక్షణే పోలీసుల బాధ్యత**
**-వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి**

కోనరావుపేట,ప్రభాతవార్త

యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా భవిష్యత్తు పై దృష్టి సారించాలని వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి సూచించారు.సోమవారం కోనరావుపేట పోలీస్‌స్టేషన్‌ను సాధారణ తనిఖీల్లో భాగంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతను చెడు వ్యసనాలకు తొందరగా ఆకర్షితులు అవుతారని, వాటికి దూరంగా ఉంటేనే యువత భవిష్యత్తు అందంగా ఉంటుందన్నారు. యువత లక్ష్యం పెట్టుకోని ఆదిశగా కృషి చేసినప్పుడే తల్లిదండ్రులు కన్న కలలను నేరవేర్చుతారని అన్నారు. యువత కదిలకల పై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామాల్లో అపరిచితులు సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అదేవిధంగా ఇంటికి తాళాలు వేసి ఇతర ప్రాంతాలకు వెళ్లితే చుట్టు పక్కల వారితో పాటు పోలీసులకు కూడా సమాచారం అందించాలన్నారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకల పాలకు పాల్పడితే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామన్నారు.పోలీసులకు మండల ప్రజలకు సహకరించా లన్నారు. అనంతరం స్టేషన్‌లో ఉన్న పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే సిబ్బందికి విధుల పట్ల పలు సూచనలు చేశారు.ఆయన వెంట చందుర్తి సీఐ క్రాంతికుమార్, ఎస్సై రమాకాంత్, సిబ్బంది ఉన్నారు.

## జిల్లా కలెక్టర్‌కు సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి పై ఫిర్యాదు

కోనరావుపేట,ప్రభాతవార్త

కోనరావుపేట మండలం శివంగాళపల్లి సర్పంచ్ సురేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి మమతల పై జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతికి స్థానికులు ఫిర్యాదు చేశారు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో స్థానికులు గ్రామంలో జరుగుతున్న అవకతవకల పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో కొందరు ఉపాధి హామీ పథకం పనులకు వెళ్లకున్న, వారి పేరు మీద పనులకు వెళ్లినట్లు రికార్డులు రాసి, వచ్చిన రూపాయాలను సర్పంచ్, కార్యదర్శిలు వాడుకున్నారని అన్నారు. పంచాయతీ ట్రాక్టర్‌ను సర్పంచ్ తన సొంత పనులకు వాడుకున్నట్లు ఆరోపించారు. పల్లెప్రకృతి వనంకు చెందిన కంచె, సిమెంట్ ఫోల్స్‌ను ఇంటికి ప్రహారికి వాడుకున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామంలో జరుగుతున్న పలు అవకతకవల పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్లు ప్రభాకర్‌రెడ్డి, కనకయ్య,శ్రీనివాస్, అభిషేక్‌లో తెలిపారు.

## పెద్దాపూర్ శివాలయం కమిటి చైర్మెన్‌గా రఘుపతిరెడ్డి

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మండలంలోని పెద్దాపూర్ గ్రామ శివాలయం నూతన కమిటిని ఎమ్మెల్యే విదా ్యసాగర్‌రావు ఆదేశానుసారం సోమవారం ఎన్నుకున్నారు. కాగా కమిటి చైర్మెన్‌గా కాటిపెల్లి రఘుపతిరెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రఘుపతిరెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. అలాగే తన ఎన్నికకు సహకరించిన ఆలయ కమిటి సభ్యులకు, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోరెపు రవి, ఉపసర్పంచ్ గంగాధర్, సొసైటీ వైస్‌చైర్మెన్ చేపూరి జీవన్‌రెడ్డి, మల్లన్న గుడిచైర్మెన్ దొతుల రమేష్, ఎంపిటిసి శంకర్, మాజీ సర్పంచ్ గంగారెడ్డి, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావుకు ఘన సన్మానం

మల్లాపూర్ - ప్రభాతవార్త :



గ్రామ పంచాయితీ నూతన భవన నిర్మాణాలకు రూ.20లక్షలు మంజూరు చేయడంపట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని సిరిపూరం గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావును సర్పంచ్ భూక్య గోవింద్ నాయక్ సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలభివృద్ధికి సిఎం కెసిఆర్ ఎంతో కృషి చేస్తున్నారాని, బిఆర్ఎస్(టిఆర్ఎస్) హాయంలో గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మెన్ బద్దం అంజారెడ్డి, జడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి కాటిపెల్లి సరోజన ఆదిరెడ్డి, జిల్లా రైతు సమన్వయ సభ్యులు దేవ మల్లయ్య, బిఆర్ఎస్ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పేదింటి అమ్మాయి పెళ్ళికి అండగా నిలిచిన చంద్రసేన యూత్

**-పలువురికి ఆదర్శంగా మారిన వైనం**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

పట్టణంలోని దుబ్బవాడకు చెందిన ఓ పేదింటి ఆమ్మాయికి వివాహం



కుదరగా ఆర్థికస్థోమత లేక కుటుంబ సభ్యులు నిరాశతో ఆవేదన చెందుతున్న విషయం తెలుసుకున్న ఆదే ఏరియాకు చెందిన చంద్రసేన యూత్ సభ్యులు వెంటనే స్పందించి పెళ్ళికానుకలు, భోజనాలు తమ ఆధ్వర్యంలో అందించి పేదింటి కుటుంబానికి అండగా నిలిచి పలువురికి ఆదర్శంగా మారారు. ఈ సందర్భంగా చంద్రసేన యూత్ సభ్యులు మాట్లాడుతూ ఓ పేదింటి కుటుంబానికి అండగా నిలవడం అనేది ఆనందాన్ని ఇచ్చిందని ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయడానికి చంద్రసేన యూత్ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు సుంకెట విజయ్, బొడ్ల ఆనంద్, పుప్పాల రాజన్న, బత్తుల ప్రసాద్, గోనెల హన్మంత్, బత్తుల రవి, డి.గంగారాజం, చంద్రసేన యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## 2.25 లక్షల ఎల్వోసి అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల మండల కల్లెడ ఎంపిటిసి పరశురామ్ గౌడ్ మామ సింగం రాజన్న జగిత్యాల (జంబిగద్దె) అనారోగ్యంతో శస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ ఉండగా విషయాన్ని ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ దృష్టికి తీసుకురాగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిమ్స్‌లో శస్త్ర చికిత్స నిమిత్తం 2 లక్షల 25 వేల రూపాయల ఎల్వోసిని సోమవారం రాజన్న కుటుంబ సభ్యులకు నిమ్స్ ఆసుపత్రి వద్ద అందజేసిన రాజన్నను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని సంబంధిత వైద్యులను అడిగి తెలుసుకున్న జగిత్యాల శాసన సభ్యులు డా.సంజయ్‌కుమార్.2.25 లక్షల రూపాయల ఎల్వోసికి కృషి చేసిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు ధన్యవాదాలు తెలిపిన రాజన్న కుటుంబ సభ్యులు.

## ఆర్జీ 2 ఏరియాలో ఉత్తమ గృహాల ఎంపిక

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా పర్యావరణ హితంగా ఉన్న గృహాలను ఎంపిక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. కమిటీ సభ్యులు కాలనీలలో పర్యటించి ఉత్తమ గృహాలను ఎంపిక చేశారు. వారికి ఈ నెల 23న జరిగే సింగరేణి విర్భావ దినోత్సవ వేడుకల్లో జిఎం ఎ.మనోహర్ చేతుల మీదుగా బహుమతులు అందించడం జరుగుతుందని తెలిపారు. ఎంపిక కమిటీ సభ్యులుగా టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, పర్యావరణ అధికారి రాజారెడ్డి, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, సీనియర్ పర్సనల్ అధికారి వేణుగోపాల్ తదితరులున్నారు.

## కుస్థాపూర్‌లో వైభవంగా అయ్యప్ప పడిపూజ

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలంలోని కుస్తాపూర్ గ్రామంలో సర్కిల్ మైపాల్ 18వ అయ్యప్ప మాలాధారణ పూర్తి చేసుకున్న తరుణంలో సోమవారం గ్రామంలో అయ్యప్ప పడిపూజను వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా గురుస్వామి వినోద్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి అభిషేకాలు, పుష్పాభిషేకం నిర్వహించగా అయ్యప్ప స్వామి భక్తుల భజనలతో, స్వామియే శరణమయ్యప్ప స్వామియే శరణం అయ్యప్ప అంటూ గ్రామం మార్మోగింది. కాగా ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు పడిపూజకు హాజరవ్వగా గురుస్వామి మైపాల్ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ సేవాసమితి అధ్యక్షుడు ఏలేటి నర్సా రెడ్డి, గురుస్వాములు మహేష్, సిరిపురం రాజేష్, అయ్యప్ప స్వాములు రవి, గోపి, మామిడాల గంగాధర్, దశరథం, మైదా శ్రీనివాస్, రవి మణికంఠ, మేకల సతీష్, సుధాకర్, శంకర్, స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో పిసిసి డెలిగేట్ ప్రత్యేక పూజలు

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంను తెలంగాణ పిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు సోమవారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజరులు ఆయనకు ఆశీర్వచనం అందజేశారు. అనంతరం పలు వురు అయ్యప్ప స్వాములు శాలు వతో సుజిత్‌రావును సన్మానించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, తదితరులున్నారు.

## నూతన కలెక్టరేట్‌లోకి పశు వైద్య,పశు సంవర్థక శాఖ కార్యాలయం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలోకి సోమవారం మార్చబడిన జగిత్యాల జిల్లా పశువైద్య,పశు సంవర్థక శాఖ కార్యాలయం. జిల్లా వెటర్నరీ ఎనిమల్ హస్బెండరీ ఆఫీసర్ టీ గోపాల కృష్ణమూర్తి,జిల్లా సహాయ సంచాలకులు డాక్టర్ బోనగిరి నరేష్,తెలంగాణ నాన్ గెజిటెడ్ కార్యదర్శి నాగేంధర్‌రెడ్డి,కేంద్ర రాష్ట్ర సంఘ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎలిగేటి రవీంధర్ తదితరులు పాల్గొన్నారు.

# వేణుగోపాల ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు

రామగిరి, డిసెంబర్19, ప్రభాతవార్త

మండలంలోని కల్వచర్ల గ్రామంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ సంతాన వేణు గోపాల స్వామి ఆలయంలో గత రెండు రోజులుగా ధనుర్మాసం ఉత్స వాలను అర్చకులు కోవెల శ్రీనివాసా చార్యులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో గల పురాతన ఆలయం శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో గత శుక్రవారం ధనుర్మాస నెల ప్రారంభంను పురస్కరించుకొని ప్రతి సంవత్స రంవలే అర్చకులు కోవెల శ్రీనివాసాచార్యులు ప్రతి రోజు వేకువజామున తిరుప్పావై ప్రవచనం వినిపిస్తూ, విష్ణు సహస్రనామల పారాయణం, దేవునికి భోగాలు



ఇవ్వడంను, ప్రత్యేక పూజలు భజనలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ధనుర్మాస నెల ప్రారంభం మొదటి 15రోజుల పాటు స్వామివారికి చక్కెర పొంగలి నైవేద్యంగా సమర్పిస్తారు. అదే విధంగా మిగిలిన 15రోజుల తర్వాత దద్దోజనం సమర్పిస్తారు. అలాగే ఈ ధనుర్మాస నెల ప్రారంభంను నిర్వహింస్తున్న ఈక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గోటుంన్నారు. అదే విధంగా సోమవారం నిర్వహించిన ఉత్సావ వేడుకల్లో ఒడితెల శ్రీనివాస్, దొడ్ల శ్రీరాం ములు, చెలూర్పి రాము లు, నల్ల రాజకుమార్, ఉయ్యాల చంద్రశేఖర్, గడ్డం స్వరూప, బొనగాని హరిష్, వీరవేని శ్రీనివాస్, కొట్టె వేణు, దోనేటి శంకరయ్య, వేగొలపు లక్ష్మణ్, రేండ్ల అనిత, సత్యనారాయణ, రేండ్ల వర్శిత, మైదం లక్ష్మి, చింతల పార్వతి, తదితరులు భక్తులు పూజల్లో పాల్గోన్నారు.




## రక్షణ సూత్రాలు పాటిస్తూ విధులు నిర్వహించాలి-జీయం రాధాకృష్ణ

రామగిరి,డిసెంబర్19,ప్రభాతవార్త



ప్రతి కార్మికుడు తమకు కేటాయించిన పని స్థలాల్లో రక్షణ సూత్రాలను పాటిస్తూ విధులను నిర్వహించాలని ఆర్జీ3 ఇంచార్జీ జీయం నాలాజలా రాధాకృష్ణ సోమవారం అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని ఆర్జీ3 ఏరియాలో విధులు నిర్వహిస్తూ ఇటీవలే అనారోగ్య కారణాలతో మెడికల్ ఆన్‌ఫిట్ అయ్యిన ఐదుగురు కార్మికులు కుటుంబ సభ్యులకు కారుణ్య నియామక పత్రాలను ఆర్జీ3 ఇంచార్జీ జీయం రాధాకృష్ణ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నిత్యం క్రమం తప్పకుండా విధులకు హాజరైతూ, క్రమశిక్షణతో పాటు రక్షణలు సూత్రాలను తూచా తప్పకుండా పాటిస్తూ విధులు నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. అనంతరం వారికి ఏఎల్‌పి గనికి పోస్టింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏరియా టీబిజీకేఎస్ ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య, అధికారుల సంఘం అధ్యక్షులు మచ్చ్యగిరి నరేందర్, ఎస్ఓటూ జీయం గుంజపడిగే రఘుపతి, డివైపిఎంలు కావూరి మారుతి, పి. రాజేషం తదితరులున్నారు.

## మార్కెండేయ దేవాలయంలో నిర్మాణ పనులు ప్రారంభం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



శివభక్త మర్కండేయ స్వామి దేవాలయం పునఃనిర్మాణంలో భాగంగా దేవాలయ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ ప్రారంభించారు. ఈ సందర్భంగా అలయంలో ప్రత్యేక పూజ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ సిరిసిల్ల పద్మశాలి కులబాంధవుల ఐక్యతకు నిదర్శంగా భావితరాలకు మన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఎంతో ప్రతిష్టత్మకంగా భక్తుల కొసం శ్రీశ్రీశ్రీ శివభక్త మర్కండేయ స్వామి దేవలయం నిర్మాణం చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. సిఎం కెసిఆర్ బైపాస్ రోడ్డులో 5 ఎకరాలలో పద్మశాలి భవన నిర్మాణంకి కృషి చేస్తానాని హామి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు గోలి వెంకటరమణ, యువజన విభాగం అధ్యక్షుడు పూర్ణచందర్, మహిళ విభాగం అధ్యక్షురాలు కాముని వనిత, పద్మశాలి కళ్యాణభవనం అధ్యక్షుడు గుండ్లపెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పరిపాటి జన్మదిన వేడుకలు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు పరిపాటి రవీందర్ రెడ్డి జన్మదినాన్ని వీణవంక మండల కేంద్రంలో టిఆర్ఎస్వీ నాయకులు మ్యాడగోని భరత్, రాపర్తి అరవింద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎంతో మంది నిరుపేద కుటుంబాల విద్యార్థులు ఉన్నత చదువులకు తన వంతు సహాయ సహకారాలు అందించారని, ఆ భగవంతుని ఆశీస్సులతో నిండు నూరేళ్ళు పాటు చల్లగా రవీందర్ రెడ్డి ఉండాలని పలువురు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వీ నాయకుడు సజ్జనపు ప్రవీణ్, వార్డు సభ్యులు తిప్పని అజయ్, కో ఆప్షన్ మెంబర్ సంధ్య - సంతోష్, అప్పని హరీష్ వర్మ, వొల్లాల శ్రీకాంత్, గజ్జెల శ్రీకాంత్, అజయ్, రాపర్తి అభిలాష్, మనోజ్, అక్షయ్, శ్రీనివాస్, శ్రావణ్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## బిజేపికి ఓటేస్తే రైతుల మోటర్లకు మీటర్లు వస్తాయి

### సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు టి స్కైలాబ్ బాబు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



కేంద్ర బిజేపి సర్కార్ 2020 నూతన విద్యుత్ సవరణ బిల్లు ద్వారా రైతుల మోటర్లకు మీటర్లు బిగిస్తారని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు స్కైలాబ్‌బాబు అన్నారు. సోమవారం నిర్వహించిన సమావేశంలో స్కైల్‌బాబు మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని వాగ్ధనం చేసిన బిజేపి సర్కారు మూడు రైతు వ్యతిరేక చట్టాలను తెచ్చి 750 మంది మరణించారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దళిత బందు ఎంపికలో పారదర్శకతను పాటించి అర్హులైన దళితులకు దళిత బందు మంజూరి చేయాలన్నారు. డబుల్ బ్రెడ్ రూం ఇండ్లు రాని వారికి మూడు లక్షల రుపాయలు చొప్పున ఇస్తామని వాగ్ధానాన్ని ప్రభుత్వం నిలబెట్టుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్, జిల్లా కమిటి సభ్యులు ఎగమంటి ఎల్లా రెడ్డి గన్నేరం నర్సయ్య, కోడం రమణ, నాగరాజు అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ ఎరువులపై రైతులు దృష్టి సారించాలి

### -కోనరావుపేట సర్పంచ్ రేఖ

కోనరావు పేట,ప్రభాతవార్త



సేంద్రియ ఎరువుల తయారీ పై రైతులు ప్రత్యేక దృష్టి సారించా లని కోన రావుపేట సర్పంచ్ పోకల రేఖ సూచిం చారు. సోమవారం గ్రామ పంచా యతీ అవరణలో పంచా యతీ పంపోస్టు షెడ్‌లో తయారైనా సేంద్రియ ఎరువును రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పంటల సాగులో కాంప్లెక్స్ ఎరువుల వాడకం పూర్తిగా తగ్గించి, సేంద్రియ ఎరువుల వాడకంతో పంటలు అధికదిగుబడులు సాధించవచ్చాన్నారు. అదేవిధంగా గ్రామ పంచాయతీ గ్రామంలో ప్రతి వాడ వాడకు వస్తుందనీ, తడి, పోడి చెత్తను వేరువేరుగా వేసి, సిబ్బంది స్థానికులు సహకరించాలన్నారు. గ్రామంలో పారిశుద్ధ్యంకు, పచ్చదనం పరిశుభ్రతకు ప్రజలకు పూర్తి సహకారం అందించాలన్నారు. ఇటీవలే ఓడిఎఫ్‌ప్లస్‌గా గ్రామాన్ని ప్రకటించుకోవడం అభినందనీయమన్నారు. ఇప్పటి వరకు గ్రామ పంచాయతీ కంపోస్ట్ షెడ్‌లో తయారైనా కంపోస్టు ఎరువును రూ.40 వేల వరకు అమ్మకాలు చేపట్టడం జరిగిందన్నారు. భవిష్యత్తులో పారిశుద్ధ్యం పై ప్రజలు పూర్తిగా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాయికృష్ణ, నాయకులు పోకల సంతోష్, విష్ణు,గొట్టె లక్ష్మణ్, రైతులు ఉన్నారు.

## ఇంటి నిర్మాణ అనుమతులు వచ్చేలా చేయాలి

సిరిసిల్ల టౌన్, డిసెంబర్ 19, ప్రభాతవార్త :



సిరిసిల్ల పట్టణంలో మాస్టార్ ప్లాన్‌లో 960 బి సర్వే నంబర్‌ను చేర్చి తమకు ఇంటి నిర్మాణ అనుమతులు వచ్చేలా కృషి చేయాలని కోరుతూ ఒగ్గు శ్రీహరి, చిప్ప పెంటయ్య, మోహన్‌లాల్, లకవత్ రాజమని, రాగుల రాములు తదితరులు జిల్లా కలెక్టర్ అనుగాగ్ జయంతికి విజ్ఞప్తి చేశారు. సిరిసిల్ల పట్టణంలోని సర్వేనంబర్ 960 బి ఇండ్ల నిర్మాణం కోసం పట్టాదారుల నుంచి ప్లాట్‌లను కొనుగోలు చేయడం జరిగిందని ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదులో పెర్కోన్నారు. మాస్టార్ ప్లాన్‌లో సర్వేనంబర్ 960 బి తొలగించి ఉద్దేశ పూర్వకంగా 1585 సర్వేనంబర్‌ను మాస్టార్ ప్లాన్‌లో చేర్చారని దీంతో తమకు ఇండ్ల నిర్మాణాలకు అనుమతులు లబించడం లేదని తెలిపారు. 1952-1953 ఖస్రాలో లేని సర్వేనంబర్‌ను ఈ మాస్టార్ ప్లాన్‌లో చేర్చారని ఈ విషయంపై తహసీల్దార్ కార్యాలయంలో విచారణ చేయగా 960 బి పూర్వం నుంచి ఉన్నదని తేలిందని కలెక్టర్‌కు ఇచ్చిన పిర్యాదులో తెలిపారు. తమకు ఇండ్ల నిర్మాణానికి అనుమతులు ఇప్పించాలని వారు కలెక్టర్‌ను కోరారు.

## గ్రామాల్లో కాంగ్రెస్ విస్తృత ప్రచారం

ముస్తాబాద్, ప్రభాతవార్త :

మండలంలో సెస్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. నిన్న మొన్నటి వరకు పట్టణానికే పరిమితమైన ప్రచారం గుర్తులు ఖరారు కావడంతో పల్లెలకు చేరింది. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఏళ్ళ బాల్‌రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ఓటర్లను ప్రత్యక్షంగా కలుస్తూ టార్చ్‌లైట్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరుతూ గ్రామాల్లో విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఓటరు మహాశయుడి దర్శనం కోసం ఎక్కడ ఓటరు ఉంటే అక్కడికి వెళ్ళి మరీ ప్రచారం కొనసాగించడం గమనార్హం.

# తెలంగాణ రాష్ట్ర సాధనలో జర్నలిస్టులదే ప్రధాన పాత్ర

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

**- వంద కోట్ల నిధులు కేటాయించిన ఘనత కెసిఆర్‌దే**

**- మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ**

**- సంక్షేమ పథకాలకు ప్రాధాన్యత ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం**

**- పోలీస్ హౌసింగ్ బోర్డు చైర్మన్ కోలేటి దామోదర్**

**- సంక్షేమ పథకాల్లో జర్నలిస్టులకు ప్రాధాన్యత**

**- జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రజల ఆకాంక్ష కోసం జర్నలిస్టులు ప్రధాన పాత్ర పోషించి, అనేక ఉద్యమాలు చేసి, రాష్ట్రాన్ని సాధించారని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ హెచ్ 143 (ఐజెయు) ఉమ్మడి కరీంనగర్ జిల్లా మహాసభలలో ఆయన ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు రాష్ట్ర సాధనలో చేసిన పోరాటాలు వెలకట్టలేనివని, రాష్ట్ర ప్రభుత్వం కూడా జర్నలిస్టులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఉమ్మడి జిల్లాకు చెందిన పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా, జగిత్యాల, కరీంనగర్ జిల్లాల ఈ మహాసభలు గోదావరిఖని ఎన్టీపీసీలోని టివి గార్డెన్స్‌లో సోమవారం జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను కూడా ఎమ్మెల్యే కావడానికి జర్నలిస్టుల సహకారం నూటికి నూరు పాల్లు ఉందని అన్నారు. జర్నలిస్టులు చేసిన సహాయాన్ని తాను ఏ రోజు మరిచిపోలేనని, వారు చేసిన సహాయం అత్యంత విలువైందని ఆయన కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమ నేత కెసిఆర్ జర్నలిస్టులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని, అందులో భాగంగా గృహ వసతి, ఇండ్ల స్థలాలను ప్రముఖంగా అమలు పరుస్తున్నారని ఎమ్మెల్యే చందర్ గుర్తు చేశారు. తాను కూడా రానున్న కొద్ది కాలంలోనే నియోజక వర్గంలోని అందరూ జర్నలిస్ట్‌లకు ఇంటి స్థలం లేదా ట్రిబుల్ బెడ్ రూం గదులు నిర్మించి అప్పగిస్తామని అన్నారు.

### వంద కోట్ల నిధులు కేటాయించిన ఘనత కెసిఆర్‌దే

### - మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ

తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులకు ప్రత్యేక మీడియా అకాడమీ ఏర్పాటు చేసి జర్నలిస్టులు స్వతంత్రంగా నిర్వహించుకోవడానికి వారి సంక్షేమం కోసం వంద కోట్ల రూపాయల నిధులు ప్రకటించి ఇచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌దేనని రాష్ట్ర మీడియా, తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు హెచ్ 143 యూనియన్ అధ్యక్షులు అల్లం నారాయణ అన్నారు. వంద కోట్ల నిధులలో ఆపదలో ఉన్న జర్నలిస్టులకు అందరిని



ఆదుకుంటున్నట్లు ఆయన తెలిపారు. కరోనా మహమ్మారి సమయంలో కరోనా బారీన పడినట్లు పాజిటివ్ రిపోర్టు వచ్చిన వారందరికీ కూడా 20వేల రూపాయలు యుద్ధప్రాతిపదికన అందజేసినట్లు ఆయన తెలిపారు. వేలాది మంది జర్నలిస్టులకు ఎలాంటి అక్రిడిటేషన్ లేకున్నా... ఎలాంటి గుర్తింపు కార్డు లేకున్న జర్నలిస్టులని నిర్ధారిస్తే వెంటనే 20వేల రూపాయలు వారికి అందజేసినట్లు ఆయన వివరించారు. కరోనా దాటికి 65 మంది జర్నలిస్టులు మృతి చెందితే ప్రతి కుటుంబానికి 2లక్షల రూపాయల చొప్పన ఆర్థిక సహాయం అందజేశామని, వారి కుటుంబం కోసం ప్రతి నెల 5వేల రూపాయల చొప్పన ఐదు సంవత్సరాలు ఫించన్ పథకాన్ని అమలు పరుస్తున్నట్లు ఆయన వివరించారు. జర్నలిస్టుల సంక్షేమానికి ఆరోగ్య పరమైన సహాయం కోసం ఇప్పటికే 16కోట్ల రూపాయలు వెచ్చించినట్లు ఆయన తెలిపారు. 3970 కరోనా పాజిటివ్ వచ్చిన పాత్రికేయులకు 20వేల రూపాయల చొప్పన అందజేసిన వారిలో ఉన్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చుడానికి జర్నలిస్ట్‌లు గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఉద్యమాలు నిర్వహించారని గుర్తు చేశారు. హైదరాబాద్‌లో అయితే ఆంధ్రా పాలకులు అసెంబ్లీలో తెలంగాణ అంశాన్ని మాట్లాడ కూడదని ఆంక్షలు విధించిన పాత్రికేయులు 'మాక్' అసెంబ్లీ నిర్వహించి వారి ప్రకటనలను ప్రజలకు తెలియపరిచేలా కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన గుర్తు చేశారు. తెలంగాణ సాధనలో సింగరేణి కార్మికులది విలువైన పోరాటమని, రాష్ట్రం వచ్చేంత వరకు బొగ్గు ఉత్పత్తి జరిపేది లేదని, మొత్తం 60వేల మంది కార్మికులు నిరవధికంగా 45 రోజులు సమ్మె చేస్తే తెలంగాణ వచ్చిందని, కార్మికుల పోరాటాన్ని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం గోదావరిఖని ప్రాంతంలో విలేకరుల ఆధ్వర్యంలో చారిత్రాత్మక పోరాటాలు నిర్వహించారని తెలిపారు. తెలంగాణ సాధన కోసం ఆవిర్భవించిన టిజెఎఫ్ గడిచిన 14 సంవత్సరాల పాటు పోరాటం చేసి, అనేక కార్యక్రమాలు రూపొందించిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వంపై విలేకరులకు సర్వహక్కులున్నాయని అన్నారు. కోట్లాది సాధించుకున్న తెలంగాణలో సర్వహక్కులు పొందే బాధ్యతలు టియుడబ్ల్యూజెకు ఉందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ జర్నలిస్టులకు 20వేల అక్రిడిటేషన్లు మంజూరు చేయించిందని తెలిపారు. ఇందులో జర్నలిస్టులతోపాటు డెస్క్ జర్నలిస్టులు, ఇండిపెండెంట్ జర్నలిస్టులు, మహిళా జర్నలిస్టులందరికీ కూడా సమాన హక్కు ఉందని తెలిపారు.

### సంక్షేమ పథకాలకు ప్రాధాన్యత ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

### - పోలీస్ హౌసింగ్ బోర్డు చైర్మన్ కోలేటి దామోదర్

రాష్ట్రంలో టిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ప్రజా పాలనలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులందరికీ సత్వర న్యాయం చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం చేత అనేక సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఆయన వివరించారు.

### సంక్షేమ పథకాల్లో జర్నలిస్టులకు ప్రాధాన్యత

### - జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల్లో తన పరిధిలో ఉన్న జర్నలిస్టులందరికీ అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ తెలిపారు. తన పరిధిలో జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు, ఇతరత్రా సౌకర్యాలు ఖచ్చితమైన జీవోలు ఉంటే అధికారుల మెడలు వంచి వారి హక్కులు సాధిస్తామని, ఇటీవల దళిత బంధు లాంటి కార్యక్రమాల్లో కూడా తన నియోజక వర్గంలో దళిత జర్నలిస్టులందరికీ దళిత బంధు కార్యక్రమాన్ని అందజేసినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జర్నలిస్టులకు ఏ సహాయమైన అందించేందుకు తాను ముందు వరుసలో ఉంటానని ఆయన తెలిపారు.

టియుడబ్ల్యూజె ఉమ్మడి జిల్లాల కన్వీనర్ బిజిగిరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె రాష్ట్ర నాయకులు మారుతి సాగర్, రమణ కుమార్, ఇస్మాయిల్, టిఆర్ఎస్ అనుబంధ సంస్థ సింగరేణి గుర్తింపు యూనియన్ టిబిజికెఎస్ అధ్యక్షులు బి.వెంకట్రావ్, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, రామగుండం పోలీస్ కమీషనర్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య యాదవ్‌తోపాటు పలువురు రాష్ట్ర, జిల్లా స్థాయి జర్నలిస్టు నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమానికి స్వాగత ఉపన్యాసం కార్యవర్గ సభ్యులు నాయిని మధునయ్య చేయగా, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రవీందర్ రెడ్డి జిల్లా నివేదికను అందజేశారు. మరో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తగరం శంకర్ వందన సమర్పణతో సమావేశం ముగిసింది. ఇంకా కార్యక్రమంలో గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతానికి చెందిన జర్నలిస్టులు అల్లెంకి లచ్చయ్య, గడ్డం రవీందర్, మొగురం రాంశంకర్, సిరిమల్ల మధు, మెండె లింగయ్య తదితరులున్నారు. ఈ సందర్భంగా





## వృద్ధులకు దుప్పట్లు పంపిణి

*జైనూర్,ప్రభాతవార్త :*

మండలంలోని పనపటర్ గ్రామంలో జైనూర్ సర్కిల్ సీఐ రామకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం నిరుపేదలకు, వృద్ధులకు దుప్పట్లు పంపిణి



చేశారు. ఈ సందర్భంగా సీఐ, ఎస్ఐ మాట్లాడుతూ ఇటీవల చలి తీవ్రత పెరగడంతో కమ్యూనిటి పోలీస్ కార్యక్రమంలో భాగంగా నిరుపేదలకు దుప్పట్లు పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులకు వాలీబాల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ డైరెక్టర్ ఆత్రం శంకర్, స్థానిక సర్పంచ్ సిడాం లక్ష్మణ్, గ్రామ పటేల్ ఆత్రం భీంరావు, గ్రామ పెద్దలు, యువకులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## మధ్య తరగతి ప్రజల సొంతింటి కల నెరవేర్చనున్న అంజన టౌన్ షిప్

**-- 10 ఇండ్లకు ముగ్గు పూజ నిర్వహించిన అంజనా టౌన్ షిప్ నిర్వాహకులు**

**-- అంజన టౌన్ షిప్‌ను సందర్శించిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి**

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారం సమీపంలో గల అంజన టౌన్ షిప్ మధ్య తరగతి ప్రజల సొంతింటి కల నిజం చేయడానికి



ముందుకు వచ్చి సోమవారం మొదటి పది ఇండ్లకు ముగ్గు పోసి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. అంజన టౌన్ షిప్ ను ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి సందర్శించారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజీయర్ రామనుజాచార్యుల దివ్య ఆశీస్సులతో జమ్మికుంట మున్సిపల్ పరిధిలో గల అంజన టౌన్ షిప్‌లో మొట్టమొదటి సారిగా ప్రజలందరూ ఎదురు చూసే తూర్పు ఫేసింగ్ 183.33 గజాలలో కేవలం రూ. 35 లక్షలకు మాత్రమే సొంత ఇంటి కల నెరవేర్చుకోవడానికి ముగ్గు పూజా నిర్వహించారు. ఇందులో భాగంగా మొదటి విడతలో 10 ఇళ్ళకు పని ప్రారంభించారు. బుకింగ్స్ ప్రారంభం చేస్తున్నామని అంజన టౌన్ షిప్ నిర్వాహకులు మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు తెలిపారు. బుకింగ్ చేసుకోవాలనుకునే వారు ఈ ఫోన్ నంబర్లను 9849494014, 9949005286, 9849499818, 9849562482 సంప్రదించాలని తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గెల్లు శ్రీనివాస్ యాదవ్

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*

జమ్మికుంట మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో డివైఎఫ్ఐ జిల్లా వైస్ ప్రెసిడెంట్ చెల్పూరి రాములు సోదరుడి కుమారుడు చెల్పూరి శ్రీకాంత్ – అఖిలల రిసెప్షన్‌కి బిఆర్ఎస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి గెల్లు శ్రీనివాస్ యాదవ్ హజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కడిపికొండ రాజిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ టంగుటూరి రాజ్‌కుమార్, మాజీ సర్పంచ్ శంకర్ రావు, ఐలయ్య, సాంబయ్య, శ్రీనివాస్, రవీందర్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా ముగిసిన పోలీసు ఎస్సై, కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షలు

## - జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి



*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*

పోలీసు నియామక మండలి ద్వారా పోలీసు కానిస్టేబుల్, ఎస్సై ఉద్యోగాలకు సంబంధించిన రెండవ ప్రక్రియలో భాగంగా పది రోజులుగా ఏఆర్‌హెడ్ కోర్టర్స్‌లో నిర్వహించబడుతున్న శారీరక దేహదారుఢ్య పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పూర్తి అయినట్లు జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. జిల్లాలో 10, 378 అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 9178 అభ్యర్థులు హాజరై 1200 అభ్యర్థులు గైర్హాజరయ్యారు. అన్ని పరీక్షలలో ఉత్తీర్ణత పొంది 4780 మంది అభ్యర్థులు చివరి రాత పరీక్షకు అర్హత సాధించారు. రాత పరీక్షకు అర్హత సాధించిన అభ్యర్థులలో 33470 పురుష అభ్యర్థులు, 1040 మహిళా అభ్యర్థులు ఉన్నారు. అత్యధికంగా 1600 మీటర్ల పరుగు, లాంగ్ జంప్‌లలో విఫలం చెంది అభ్యర్థులు వెనుదిరిగారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా పోలీసు అధికారులు, పీఈటీ, సాంకేతిక నిపుణల సహకారంతోనే ప్రశాంతంగా దేహదారుఢ్య పరీక్షలు పూర్తి చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సి సమయ్ జాన్ రావు, డీఎస్పీలు ఉమేందర్, ఎన్ఎస్‌వి వెంకటేశ్వరరావు, ఎస్ ఉపేందర్, సీహెచ్ నగేందర్, ఐ జీవన్‌రెడ్డి, ఎస్ సుందర్ రావు, పోలీసు కార్యాలయం ఏవోయూనూస్ అలీ, సూపరింటెండెంట్లు జోసెఫిన్, ప్రభాకర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రన్నింగ్ పోటీల్లో అల్ఫోర్స్ విద్యార్థుల ప్రతిభ

*కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:*



క్రీడలతో విద్యార్థులకు చాలా లాభాలు జరుగుతాయని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు.సోమవారం నగరంలోని వావిలాలపల్లి అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్‌లో నిర్వహించిన విద్యార్థుల అభినందన సభకు నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు విద్యార్థులకు తప్పనిసరిగా వివిధ క్రీడాంశాల పట్ల అవగాహన కల్పించడమే కాకుండా వాటిలో పాల్గొనేలా ప్రోత్సాహకం అందించాలన్నారు.విద్యార్థులు క్రీడల్లో ఆసక్తిని ప్రదర్శించి వారికి నచ్చిన క్రీడను ఎంపిక చేసుకొని,ఘనవిజయం సాధించాలని సూచించారు.ఇటీవల కాలంలో కరీంనగర్ జిల్లా శివారులోని ఒక ప్రైవేట్ పాఠశాలలో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీలలో,అల్ఫోర్స్ విద్యార్థులు అసమాన ప్రతిభను కనబర్చి,పతకాలు సాధించినట్లు వెల్లడించారు.బి.శ్రీవల్లి,కె.సాత్విక,(అండర్ 14వ విభాగంలో 200మీ)రన్నింగ్ తృతీయ స్థానం,కె.హృతిక్(అండర్ 12వ విభాగం)లాంగ్ జంప్ నవదీప్(అండర్ 12వ విభాగం)లాంగ్‌జంప్ తృతీయ స్థానం,ఎ.గణేశ్, సాయిలు పోటీల్లో పాల్గొని పతకాలు సాధించినట్లు వెల్లడించారు.అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందించినట్లు పేర్కొన్నారు.

# ఫంక్షన్ హాల్ ప్రారంబించిన ఎమ్మెల్యే

*కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :*

కాల్వశ్రీరాంపూర్ మండలం మంగపేట బూర్గుపల్లి గ్రామంలో ఆదివారం నూతనంగా నిర్మించిన శ్రీ వేంకటేశ్వర ఫంక్షన్‌హాల్‌ని ప్రారంభం చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనెటి సంపత్,జడ్పిటిసి వంగళ తిరుపతిరెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు రాజకొమురయ్య,ఎఎంసీ చైర్మన్ కొట్టే సుజాత-రవి,రైతుబంధు మండలాధ్యక్షుడు నిదానపురం దేవయ్య,పిఎసీఎస్ చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, సర్పంచ్ బుర్ర మంగ-సదానందం,శ్రీనివాస్,ఎంపీటీసీలు జెట్టి దేవేందర్, మాదాసి సువర్ణ-చంద్రు,గ్రామశాఖ అధ్యక్షుడు తిరుపతి, కూకట్ల నవీన్,పెద్దపల్లి పిఎసీఎస్ చైర్మన్ మదిరెడ్డి నరసింహారెడ్డి, సుల్తానాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు పురం ప్రేమ్ చందర్‌రావు,బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు తదితరులున్నారు.

# విధివంచితమా, వింతవ్యాధియేనా....!!!

## ఒక్కొరిని బలితీసుకుంటున్న అంతుచిక్కని రోగం
## ఒకే కుటుంబంలో నెల రోజుల వ్యధిలోనే ముగ్గురు బలి
## ముందు కొడుకు,తదిపరి కూతురు,నిన్న తల్లి
## అంతపట్టని వ్యాధిపై వైద్యశాఖకు చాలెంజీగా మారనుందా..

*ప్రభాతవార్త,గంగాధర*

ఆ కుటుంబం ఆనందంగా గడుపవలసిన సమయం అంతలోనే విధి వంచించింది.. వింత వ్యాధి కాటేస్తుంది..కుటుంబంలో ఒక్కొక్కరిని బలితీసుకుంటుంది. అందరిని అతలాకుతలం చేస్తుంది. వివరాల్లోకి వెళ్లితే గంగాధర గ్రామానికి చెందిన వేముల శ్రీకాంత్, బార్య మమత వీరికి మొదటి సంతానం కలిగి పట్టిన బిడ్డా వెంటనే చనిపోయిట్లు సమాచారం. మరి కొంతం కాలానికి కుమారుడు అద్వేత్ ,అమూల్యలు జన్మించారు.



గత నెల రోజుల క్రితం అద్వైత్ 20నెలల కుమారుడు వాంతులు విరేచనాలు,జ్వరంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ కార్పొరేటర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. కుమారుడు మరణించిండని దుఖంలో నుండి తేరుకొక ముందే మరో 20 రోజుల వ్యవధిలో కూతురు అమూల్య అదే వాంతులు, విరేచనాలు, జ్వరంతో బాధపడుతుండగా కూతురును సైతం హైదరా బాద్ తరలించారు. ఆర్థికా స్థోమత లేక అప్పులు చేసి దాదాపు 20 లక్షలు ఖర్చులు చేసిన కుటుంబం మరణించడం, ఎలాంటి వ్యాధియో వైద్యులకు అంతుచిక్కడం లేదని వైద్యులు రిపోర్టులో ప్రశ్నార్థంకా ఉంచడం ఏమిటనేది ప్రజలను ఆలోచనలో పడేసింది.

### వైద్యవ్యవస్థకు సవాలుగా మారనుందా....

శ్రీకాంత్ కుటుంబం ఒక్కొరు అంతుచిక్కని వ్యాధి బలికావడం ఆసుపత్రిల్లో సైతం డాక్టర్లు గుర్తించలేని వ్యాధి ఏమటయి ఉంటుందని గ్రామస్తుల్లో చర్చనీయాంశం అయింది. స్థానిక వైద్యబృందం రక్త నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపినట్లు సమాచారం. ఏది ఏమైనా ఆ కుటుంబం విధివంచితమా,ఏదైనా కొత్తవ్యాది సోకి బలి అవుతన్నారా..అనేది చిక్కు ప్రశ్న. అధికారులు, వైద్యబృందం చొరవ తీసుకొని దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతేనా ఉందని గ్రామస్తులు కోరుతున్నారు.

### బయాందోళనలో గ్రామస్తులు

వేముల శ్రీకాంత్ కుటుంబం ఒక్కొరు మరణించడంతో చుట్టు ప్రక్కల ఇరుగుపొరుగు గ్రామస్తులు ఇండ్లనుండి బయటికి రావడానికి ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొంటున్నారు. ప్రభుత్వం దృష్టి సారించాలని కోరుతున్నారు.

## మల్లన్న పట్నాలకు హాజరైన
# ఎమ్మెల్సీ పాడి కౌశిక్

*వీణవంక, ప్రభాత వార్త:*



వీణవంక మండలంలోని లక్ష్మక్కపల్లి గ్రామంలో ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినా మల్లన్న పట్నాల పూజలకు సోమవారం ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి హాజరై పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆయనకు శాలువాతో సత్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాదవ కులస్థులు ప్రత్యేకంగా నిర్వహించే పట్నాల వేడుకలు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తామని తెలిపారు. ఎమ్మెల్సీ వెంట సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, గంగాడి తిరుపతి రెడ్డి, పొరెడ్డి తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం

## పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

*ఎలిగేడు,ప్రభాతవార్త :*

కాంగ్రెస్ పాలనలో తెలంగాణపై వివక్ష తప్ప అభివృద్ధి జరగలేదని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. సోమవారం ఎలిగేడు నుండి లలితపల్లె,చీమలపేట,పెద్దపూర్ వరకు ఒక కోటి 38 లక్షలతో నిర్మించన్ను బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు తర్వాత తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ రోడ్ల మరమ్మత్తులకు లింకు రోడ్లకు అధిక మొత్తంలో నిధులు మంజూరు చేసి రోడ్లను నిర్మిస్తున్న కొంతమంది నాయకులు కావాలని చౌకబార్ విమర్శలు చేస్తున్నారన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందా లేదా అని ప్రజలు గమనిస్తున్నారని అభివృద్ధి చేయని వారి



మాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు. తెలంగాణ అభివృద్ధిపై కేసీఆర్‌కు ఒక ప్రణాళిక ఉందని దాని ప్రకారమై అభివృద్ధి చేస్తున్నారని పనిచేయని నాయకులు మాటలు చెబుతారని చేతలు ఉండనని విమర్శించారు. కొంతమంది అనవసరంగా విమర్శలు చేస్తున్నారని తాటాకు చప్పులకు టిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు బెదిరి వారు ఎవ్వరూ లేరని అన్నారు.కాంగ్రెస్ పాలనంత కుంభకోణాలు అవినీతి అక్రమాలతో కూడు కున్నదనే ప్రజలు కాంగ్రెస్ పార్టీని రెండు సార్లు తిరస్కరించారని అయినా నాయకులకు బుద్ధి రావడం లేదా అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావు,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగా రేణుక స్థానిక సర్పంచి బూర్ల సింధుజ, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు మాడ కొండల్ రెడ్డి, సర్పంచులు గొల్లె కావేరి, ఐలయ్యాయాదవ్, గోపు విజేం దర్‌రెడ్డి, కొండయ్య,ఎలిగేడు సఇంగి ల్విండో చైర్మన్ గోపు విజయ భాస్కర్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస మూర్తి, ఎంపీఓ అనిల్‌రెడ్డి, నాయకులు కొక్కిరాల మహేశ్వ రరావు, ప్రసాదరావు,మండిగ రాజనర్స య్య, కో ఆప్షన్ సభ్యుడు ఎండి ఖలీల్, బద్దం తిరుపతిరెడ్డి, భూమేష్, నాతరి పోచయ్య, వేణుమాధవరావు, బూర్ల సత్యం, శ్రీనివాసరెడ్డి లతో పాటు అధికారులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి చెక్కుల అందజేత

*వేములవాడ, ప్రభాతవార్త :*

వేములవాడ అర్బన్ మరియు రూరల్ మండలాల లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి చెక్కులను వేములవాడ శాసన సభ్యులు చెన్నమనేని రమేష్‌బాబు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత వేములవాడలో 6672 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి పథకం కింద మంజూరైన 66 కోట్ల



రూపాయల చెక్కులను అందజేసినట్లు తెలిపారు. ఆడబిడ్డలకు పెళ్లి కానుకగా లక్షా 1 వెయ్యి 16 రూపాయలు అందించే ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అన్నారు. కేవలం ఈ ఒక్కరోజే కోటి 70 లక్షల రూపాయల చెక్కులను అందించామన్నారు. రైతుల కోసం రైతుబంధు, రైతుభీమా, సాగునీరు, తాగునీరు, విద్యా, వైద్యం, అన్నింటిలో శరవేగంగా పురోగమిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, ఎంపీపీ, జడ్పీటీసీలు, ఆయా గ్రామాల బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ఊపందుకున్న దార్నం ప్రచారం...

### - కొబ్బరికాయ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థన

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

సిరిసిల్ల టౌన్ టు అభ్యర్థి దార్నం లక్ష్మీనారాయణ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఈ మేరకు తంగళపల్లి మండలంలోని లక్ష్మీపూర్,



గోపాల్‌రావుపల్లె గ్రామాలలో టెక్స్‌టైల్ పవర్‌లూమ్ కార్పోరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, జిల్లా బిఆర్ఎస్ నాయకులు బొల్లి రామ్మోహన్‌లతో కలిసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కొబ్బరికాయ గుర్తుపై ఓటువేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రతి గడప గడప తిరుగుతూ సెస్ డైరెక్టర్‌గా ఆశీర్వదించాలని సెస్ వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు. అనంతరం నిరుపేద బిడ్డ ములిగే జ్యోతి వివాహానికి తనవంతు సాయంగా 10 వేల రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో టెక్స్‌టైల్ పవర్‌లూమ్ కార్పోరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, జిల్లా బిఆర్ఎస్ నాయకులు బొల్లి రామ్మోహన్, సర్పంచ్ జక్కుల రవీందర్, ప్యాక్స్ డైరెక్టర్ మిరల భాస్కర్ యాదవ్, బిఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు, మాజీ సర్పంచ్ ఏసిరెడ్డి రామ్‌రెడ్డి, నాయకులు జవహర్‌రెడ్డి, నూనె కిషన్ యాదవ్, గొట్ల ఐలయ్య, మిరల శ్రీనివాస్ యాదవ్, నల్లగొండ ప్రవీణ్, రవి, సతీష్ యాదవ్, అక్కెనపల్లి కృష్ణభగవాన్, నాయిని సాయి, మల్లారపు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేద యువతి పెళ్లికి ప్యాక్స్ డైరెక్టర్ భాస్కర్ అండ

### - పుస్తె మట్టెలు, వంట సామాగ్రి అందజేత

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండలంలోని గోపాలరావుపల్లె గ్రామానికి చెందిన నిరుపేద ఆడబిడ్డ, తల్లిదండ్రులను కోల్పోయిన ములిగే జ్యోతి పెళ్లికి మిరాల భాస్కర్



యాదవ్ పుస్తె మట్టెలు, 300 మందికి సరిపోయే వంట సామాగ్రిని అందజేసి వివాహానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ఇంటి ఆడబిడ్డ వివాహానికి తనవంతు సాయం చేయడం ఆనందంగా ఉందన్నారు. తల్లిదండ్రులను కోల్పోయి నిరాశ్రయులైన అన్నా, చెల్లెలు రాజు, జ్యోతిలకు అండగా నిలిచిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జ్యోతి పెళ్లికి అండగా నిలిచిన భాస్కర్‌ను గ్రామస్తులు అభినందిచారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రైతు సెల్ మండల ప్రధాన కార్యదర్శి గోట్ల ఐలయ్య, వార్డు మెంబర్ కొండవేని పర్శరాములు, మాజీ ఎంపిటిసి ఎడ్ల లక్ష్మీ రవి, నాయకులు రంగు దేవేందర్, రాజు, ఎల్లం, పర్శరాం, శ్రీకాంత్, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఏనుగు మనోహర్‌రెడ్డి, నాయకులు

*వేములవాడ, ప్రభాతవార్త :*



సెస్ ఎన్నికల్లో భాగంగా ఎమ్మెల్యే రమేష్‌బాబు బలపరిచిన సెస్ డైరెక్టర్ అభ్యర్థి ఆకుల దేవరాజంను బీరువా గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ తుర్కసినగర్, ఫాజుల్‌నగర్, వట్టెంల, నమిలిగుండుపల్లి గ్రామాల్లో బిఆర్ఎస్ నాయకులు ఇంటింటా విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏనుగు మనోహర్‌రెడ్డి, గడ్డం హన్మాండ్లు, గోస్కుల రవి, ఏష తిరుపతి, వెలమ బాల్‌రెడ్డి, కట్కం మల్లేశం, స్థానిక సర్పంచ్ నాగుల వేణు, షేక్ హుస్సేన్, యామ తిరుపతి, లక్ష్మి లక్ష్మణ్, కొండవేని మోహన్, మంద శ్రీను, గుంటి అంజి, షేక్ మోహినోద్దీన్, మల్లారం తిరుపతి, పండుగ తిరుపతి, జంకె మధు, పసుల అంజి, తీగల దేవరాజం, నాగరాజు, పిట్టల వెంకటేశం, లచ్చిరెడ్డి, నర్సయ్య పాల్గొన్నారు.

## జోరుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జలగం ప్రవీణ్ ప్రచారం

### - గడప గడప తిరుగుతూ బ్యాట్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థన...

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండలంలోని మండేపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి కాంగ్రెస్ పార్టీ సెస్ డైరెక్టర్ అభ్యర్థి జలగం ప్రవీణ్ ప్రచారాన్ని మొదలు



పెట్టారు. ఈ మేరకు గడప, గడప తిరుగుతూ ఓటర్లను ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. బ్యాట్ గుర్తుపై ఓటువేసి ఆశీర్వదించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. సెస్‌ను నాశనం చేసే వాళ్ళు కావాలో... అభివృద్ధి చేసే వాళ్ళు కావాలో ప్రజలు, రైతాంగం ఆలోచించుకోవాలన్నారు. సెస్ డైరెక్టర్ పోటీ నుండి నేను తప్పుకుంటున్నానని కొందరు అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఎవరూ నమ్మవద్దని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మునిగల రాజు, బాలు, చోటు, భరత్, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన మున్సిపల్ కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన



మమునూరి దశరథ రాములు, మంత్రి హరీష్ రావు, నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ గెల్లు శ్రీనివాస్ యాదవ్ సహకారంతో సిఎం సహాయనిధి ద్వారా మంజూరైనా రూ. 52500 రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కును 6వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొడారి స్వామి, పాత రాజేష్, స్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో మహా అన్నదానం

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

జమ్మికుంట అయ్యప్ప స్వామి దేవస్థానంలో మాజీ మార్కెట్ చైర్మన్



తుమ్మేటి సమ్మిరెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు సోమవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయంలో గణపతి హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## సెస్ ఎన్నికల్లో జోరుగా బిఆర్ఎస్ అభ్యర్థుల ప్రచారం

*వేములవాడ, ప్రభాతవార్త :*

వేములవాడ సెస్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు తమ ప్రచారాన్ని జోరుగా కొనసాగిస్తున్నారు. వేములవాడ అర్బన్ మండలం అనుపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామాల ఉమ తన ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. సెస్ ఎన్నికల్లో నామాల ఉమను భారీ మెజారిటీతో గెలిపిస్తే సెస్ అభివృద్ధితో పాటు నిరంతర విద్యుత్‌లో సమస్యలు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. సెస్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే జిల్లాలో విద్యుత్ రంగం అభివృద్ధిలో ముందంజలో ఉంటుందన్నారు. సెస్ డైరెక్టర్‌గా ఒక్క అవకాశం కల్పిస్తే నిజాయితీగా అంకితభావంతో పనిచేస్తానని నామాల ఉమ ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో అనుపురం సర్పంచ్ వెంకటరమణారావు, వేములవాడ తెరాస పార్టీ పట్టణ అధ్యక్షుడు పుల్కం రాజు, మాజీ సెస్ డైరెక్టర్ జడల శ్రీనివాస్, టిఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## బిజెపి అభ్యర్థి జక్కుల తిరుపతి విస్తృత ప్రచారం

*వేములవాడ, ప్రభాతవార్త :*

వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్ల గ్రామంలో బిజెపి రూరల్ సెస్ డైరెక్టర్ అభ్యర్థి జక్కుల తిరుపతి సోమవారం విస్తృ_త ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా రూరల్ ఎంపీపీ బండ మల్లేశం యాదవ్, స్థానిక బిజెపి నాయకులతో కలిసి గ్రామంలో ఇంటింటా తిరుగుతూ జక్కుల తిరుపతి తనకు ఓటువేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండి సంజయ్ బలపరిచిన వ్యక్తు_లను గెలిపించాలని కోరారు. వారి వెంట ఉపసర ్పంచ్ పొన్నం మహేష్, కర్ణాకర్, గంగారెడ్డి, సంతోష్‌రెడ్డి, స్థానిక బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# రైతు సమస్యల పరిష్కారంపై కేంద్రం దృష్టి పెట్టాలి

**-ఎమ్మెల్యే జోగురామన్న**

**-బీఆర్ఎస్ పార్టీలో 50 మంది చేరిక**

జైనథ్, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం నిత్యావసర సరుకుల ధరలు పెంచడంపై ఉన్న శ్రద్ధ రైతు సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే జోగురామన్న డిమాండ్ చేశారు. తల్లి సంరక్షణతో పాటు కడుపులో ఉన్న బిడ్డ సంరక్షణకై ఆలోచించిన ఒకే ఒక వ్యక్తి సీఎం కేసీఆర్ అని పేర్కొన్నారు. కేంద్ర వ్యతిరేక విధానాలకు వ్యతిరేకిస్తూ నేడు గ్రామాలు కేంద్ర ప్రభుత్వ విధానంపై నిరసనగా బీఆర్ఎస్ పార్టీలో పెద్ద ఎత్తున రావడం జరుగుతుందన్నారు. జైనథ్ మండలంలో తరోడ గ్రామ పంచాయతీ పౌజ్‌పూర్



గ్రామస్తులు బీజేపీ కాంగ్రెస్ పార్టీలను వీడి ఎమ్మెల్యే జోగురామన్న నాయకత్వంలో చేపడు తున్న అభివృద్ధిలో పట్టం కట్టారు. గ్రామస్తులు, మహిళలు, యువకులు ఊరు ఊరంతా ఏకతాటిపై వచ్చి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారందరికీ పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు. అభి వృద్ధిలో భాగస్వామ్య మవుతు న్నందుకు ప్రతి ఒక్కరికి అభి నంద నలు తెలియ జేశారు. అనంతరం ఎమ్మెల్యే జోగు రామన్న మాట్లాడుతూ నేడు సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రజలకు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, డీసీసీబీ చైర్మన్ భోజారెడ్డి, జడ్పీటీసీ తుమ్మల జి అరుంధతి వెంకట్‌రెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షుడు లింగారెడ్డి, వైస్ ఎంపీపీ విజయ్‌కుమార్, ప్రవీణ్, డీసీసీబీ డైరెక్టర్ పురుషోత్తం యాదవ్, మాజీ ఎంపీపీ చంద్రయ్య, తదితర గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ వార్త

## స్వామి వివేకానంద క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

జైనథ్, ప్రభాతవార్త:



జైనథ్ మండలంలోని మాకోడ గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎమ్మెల్యే జోగురామన్న ముఖ్యఅతిథిగా పాల్గొని క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. మొదట ఎమ్మెల్యే బ్యాటింగ్ చేస్తూ ప్రారంభించారు. 50వేల మొదటి బహుమతి ఎమ్మెల్యే జోగురామన్న అందించారు. రెండో బహుమతి రూ. 25వేలు ఎంపీపీ మారిశెట్టి గోవర్ధన్, జడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకటరెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాదస్తూ సురేఖ వెంకన్న, డీసీసీబీ చైర్మన్ భోజారెడ్డి, ఎంపీపీ మారిశెట్టి గోవర్ధన్, జడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకట్‌రెడ్డి, రైతుబంధు మండల కో ఆర్డినేటర్ లింగారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ పురుషోత్తం, టీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ ప్రశాంత్‌రెడ్డి, పలు గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## ఆదివాసీ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టండి

**-ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కె. వరుణ్‌రెడ్డి**

ఉట్నూర్, ప్రభాతవార్త:



మారుమూల గిరిజన ప్రాంతాల నుంచి వచ్చిన ఆదివాసీల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఐటీడీఏ పీఓ కె.వరుణ్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మారుమూల గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలంటూ పీఓకు దరఖాస్తులను సమర్పించారు. ఇంద్రవెల్లి మండల హర్కగూడకు చెందిన జాదవ్ ప్రకాష్, చవాన్ ఉమా, రాథోడ్ కేశవ్ అడవి పందుల వలన పంట నష్టపోకుండా పొలం చుట్టూ సోలార్ కంచె ఏర్పాటుకు రుణం మంజూరు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏపీఓ జనరల్ భీమారావు, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ దిలీప్‌కుమార్, అదనపు వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మనోహర్, ఏపీఓ ఆత్రం భాస్కర్, ఉద్యానవన శాఖ అధికారి సుధీర్, డీపీఓ ప్రవీణ్, ఐటీడీఏ అధికారులు పాల్గొన్నారు.

## టీఎస్‌యూటీఎఫ్ ఆదిలాబాద్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

ఆదిలాబాద్ పట్టణంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ ప్రాంగణంలో





నిర్వహించిన టీఎస్‌యూటీఎఫ్ జిల్లా మహాసభల సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షులుగా ఎ. స్వామి, ప్రధాన కార్యదర్శిగా వి. అశోక్,ఉపాధ్యక్షులుగా ఎ. సురేఖ, టి. సూర్యకుమార్, కోశాధికారి కె. కిష్టన్న, జిల్లా కార్యదర్శులుగా కకుత్సమ్, శ్రీనివాస్, సి విలాస్, కె. స్వరూప, గౌస్ మొహియిద్దీన్, కుమ్ర శ్రీనివాస్, ఎం. శ్యామ్ సుందర్, ఇస్తారి, శివన్న, కె. గణేష్, అనురాధ, ఆడిట్ కన్వీనర్‌గా బి.విఠల్‌గౌడ్, సభ్యులుగా వై. అశోక్‌రెడ్డి కె. రాజశేఖర్, చింతామణి, సోషల్ మీడియా కన్వీనర్‌గా శంకర్, అకాడమిక్ కన్వీనర్ జగదీష్, వాయిస్ ఆఫ్ తెలంగాణ కన్వీనర్‌గా సీహెచ్ విఠల్, స్పోర్ట్స్ కన్వీనర్‌గా ఎస్ చిన్నయ్య, మహిళ కన్వీనర్‌గా రజిని తదితరులను ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి ఎన్నికల అధికారిగా, రాష్ట్ర కార్యదర్శి వెంకట్ ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు.

## 20న గిరిజన హస్త కళ మేళా

ఉట్నూర్, ప్రభాతవార్త:

ఆదివాసీ హస్తకళలను బాహ్య ప్రపంచానికి తెలిసేలా హస్త కళ మేళా నిర్వహిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కె. వరుణ్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో ఈనెల 20న ఉట్నూర్‌లోని కేబీ కాంప్లెక్స్ పీఎంఆర్‌సీ హాల్‌లో గిరిజన కో ఆపరేటివ్ మార్కెటింగ్ డెవలప్‌మెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి సహకారంతో గిరిజన హస్తకళ మేళా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో రాణించడం అభినందనీయం

**- డీవైఎస్ఓ వెంకటేశ్వర్లు**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



విద్యార్థులు క్రీడా రంగాల్లో రాష్ట్రస్థాయిలో రాణించడం అభినంద నీయమని జిల్లా క్రీడల యువజన సర్వీసుల అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ క్రీడ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలో రాణిస్తూ రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించడం ఎంతో అభినందనీయమన్నారు. అనంతరం క్రీడాకారులను ఘనంగా సన్మానించి అభినందించారు. ఇందులో క్రీడ పాఠశాల కోచ్‌లు కబీర్దాస్, రవీందర్, పేరెంట్స్, కమిటీ వైస్ చైర్మన్ అశోక్, ఉపాధ్యాయులు సుమలత, మురళీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఐటీయూ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:




కార్మిక ఐక్య పోరాటాల రథసారథి సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు డిసెంబర్ 21-23 తేదీలలో సిద్ధిపేట పట్టణంలో నిర్వహించబడుతాయని, మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ అన్నారు. సీఐటీయూ జిల్లా కార్యాలయంలో మహాసభల పోస్టర్లను విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలు సిద్ధిపేట పట్టణంలో నిర్వహించబడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న, నాయకులు ఆర్. సురేందర్, ఎం. స్వామి, రమాకాంత్, శ్రీకాంత్, ప్రేమల, లక్ష్మి, రమేశ్, భూదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా చైర్మన్‌ను నియమించడం గర్వకారణం

**- ఎమ్మెల్యే జోగురామన్న**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

వ్యవసాయ మార్కెట్ కమిటీ పదవులకు సైతం ఆదివాసీ మహిళలకు రిజర్వ్ చేసి వారికీ సముచిత స్థానం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కె దక్కుతుందని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గం ఇటీవల ఖరారైన నేపథ్యంలో సోమవారం నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకర మహోత్సవాన్ని అట్టహాసంగా నిర్వహించారు. పట్టణంలోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి భారీ ఎత్తు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తరలిరావడంతో కోలాహల వాతావరణం నెలకొంది. కార్యక్రమ ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జోగురామన్నతో పాటు నూతన కమిటీ చైర్మన్ కుమ్ర విజయలక్ష్మి రాజులకు డప్పు చప్పుల నడుమ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మార్కెటింగ్ ఏడీ శ్రీనివాస్ కమిటీ చైర్మన్ కుమ్ర విజయలక్ష్మితో ప్రమాణ




స్వీకారం చేయించారు. అదేవిధంగా వైస్ చైర్మన్‌గా నియమితులైన బొమ్మకంటి రమేశ్‌తో సహాపదహారు మంది సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే జోగురామన్న నూతన కమిటీ సభ్యులను శాలువా, పుష్పగుచ్ఛలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, ఆత్మ డివిజన్ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్, నాయకులు, వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# శిశుమందిర్ నూతన పాఠశాల భవన నిర్మానానికి భూమిపూజ



**ముధోల్, పభాతవార్త :**
ముధోల్‌లోని శ్రీ సరస్వతి శిశుమందిర్ ఉన్నత పాఠశాల నూతన భవన నిర్మాణం నిమిత్తం వేద పండితులు శివచరణ్ స్వామి ఆధ్వర్యంలో పాఠశాల అధ్యక్షులు కొండావార్ సంజీవ్ దంపతుల చేత భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. భవన నిర్మాణ స్థలంలో బోరుకూడా వేయడం జరిగింది. విభాగ్ అధ్యక్షులు దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ సరస్వతి విధ్యాపీఠం హైదరాబాద్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రమంతటా శిశుమందిరాలు అతి తక్కువ ఫీజులతో మంచి నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థుల సర్వాంగిన వికాసానికి కృషిచేస్తుందన్నారు. ముధోల్ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో సమస్యలను గుర్తించి నాలుగు సంవత్సరాల కిందట వ్యాపారవేత్త సిబిఆర్ ప్రసాద్ పెద్ద మనసుతో 25 లక్షల విలువచేసే 2 ఎకరాల స్థలాన్ని విరాళంగా అందజేశారని అన్నారు. దీంతో ఈ సంవత్సరం భవన నిర్మాణం చేయబోతున్నా మన్నారు. అలాగే భవన నిర్మాణానికి సమాజంలో కూడా విరాళాలు సేకరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ విభాగ్ అధ్యక్షులు డా.దామోదర్ రెడ్డి, కార్యదర్శి కట్ట నాగాచారి, సహ కార్యదర్శి సరుకొండ దామోదర్, నిర్మల్ జిల్లా సహ కార్యదర్శి చంద్రశేఖర్, కోశాధికారి ధర్మపురి సుదర్శన్, పాఠశాల కార్యదర్శి కంది మానాజీ, సమితి ప్రభందకారిణి సభ్యులు, ప్రధానాచార్యులు సారథి రాజు, ఆచార్యులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బీజేపీ నేత మోహన్‌రావు పటేల్ పరామర్శ

**ముధోల్, ప్రభాతవార్త :**



ముధోల్ నియోజకవర్గంలోని లోకేశ్వరం మండలం మన్మద్ గ్రామానికి చెందిన బాసర్ నడిపి భోజన్న ఇటీవల మృతిచెందారు. వారి కుటుంబ సభ్యులను ముధోల్ బీజేపీ నేత మోహన్‌రావు పటేల్ పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. వారి కుటుంబానికి ధైర్యం చెప్పి అండగా ఉంటామని హామీనిచ్చారు. ఆయన వెంట మాజీ ఎంపిపి సుభాష్, అసెంబ్లీ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్, కౌన్సిలర్ అల్లెం దిలీప్, బిజెవైఎం నాయకులు కాసరి రామకృష్ణ, పాపెన్వర్ మనోజ్, గణేష్, తదితరులు ఉన్నారు.

## మిషన్ భగీరథ లీకేజీలను సరిచేయండి

**- ముధోల్ ఎంపిడివో సురేష్ బాబు**

**నిర్మల్, పభాతవార్త :**



ప్రభుత్వం ప్రజలకు శుద్ధ జలం అందించేందుకు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అమలు చేస్తున్న మిషన్ భగీరథ లీకేజీలను సరిచేయాలని ముధోల్ ఎంపిడివో సురేష్‌బాబు అన్నారు సోమవారం ముధోల్ మండలంలోని వెంకటాపూర్, ఎడ్‌బిడ్ గ్రామాల్లో మిషన్ భగీరథ ఇంట్రా ఏఈతో కలిసి సందర్శించారు. గ్రామాల్లో గుర్తించిన మిషన్ భగీరథ లీకేజీలను సరిచేయాలని భగీరథ సిబ్బంది రాజు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈనెల 24లోపు మండలంలోని వివిధ గ్రామాల్లో గుర్తించిన మిషన్ భగీరథ లీకేజీలను పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ కిట్లను అందజేస్తున్న మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్‌రావు

**లక్షెట్టిపేట, ప్రభాతవార్త :**
లక్షెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలోని బేతేలు దర్శన ప్రార్థన మందిరంలో సోమవారం మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ నిరుపేదలైన క్రైస్తవులకు క్రిస్మస్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ డి.రత్నయ్య, రవి జోసెఫ్, స్వామిదాస్, కమలాకర్, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పదం శ్రీనివాస్, కౌన్సిలర్ మెట్టు రాజు కల్యాణి, నాయకులు నడిమెట్ల రాజన్న, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడే మహిమగల కోతిదేవుని జాతర

**లక్ష్మణచాంద, పభాతవార్త :**
లక్ష్మణచాంద మండలంలోని ధర్మారం గ్రామంలో మంగళవారం రోజు మహిమగల కోతిదేవుని జాతర నిర్వహిస్తున్నట్లు ఆలయకమిటి సభ్యులు, గ్రామస్థులు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 46 సంవత్సరాల నుంచి ఆలయ కమిటి ఆద్వర్యంలో ప్రతీ సంవత్సరం డిసెంబర్ 19న ధర్మారం గ్రామ వీధుల్లో రాత్రి 12 గంటల నుంచి ఉదయం 4 గంటల వరకు రథోత్సవం, 20న జాతర కార్యక్రమం, అన్నదానం నిర్వహిస్తారన్నారు. అలాగే ఈ సంవత్సరం కూడా కోతిదేవుని జాతరకు ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబుచేశారు. జాతరకు పలు జిల్లాల నుంచి ప్రజలు వేలాదిగా తరలివస్తారని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పోలీసులు కూడా బందోబస్తు ఏర్పాటుచేయనున్నారని తెలిపారు. ఆర్టీసీ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కేంద్రం నుంచి ఆలయం వరకు ప్రత్యేకంగా బస్సులు నడుపనున్నారని పేర్కొన్నారు. వేలాదిగా భక్తులు తరలివచ్చి తమ మొక్కులు తీర్చుకోవాలని వారు తెలిపారు. ఇంత మహిళగల కోతిదేవుని ఆలయం వెలియడానికి ధర్మారం గ్రామ పెద్దలు చెబుతున్న, జరిగిన సంఘటన ఆసక్తిని కలిగిస్తుంది.



## మైనారిటీ విద్యార్థుల ఉపకార వేతనాల రద్దును ఉపసంహరించుకోవాలి

**- మండల మైనారిటీ అధ్యక్షుడు ఎం.ఏ రజాక్**

**జన్నారం, ప్రభాతవార్త :**



కేంద్ర ప్రభుత్వం మైనారిటీ విద్యార్థుల ఉపకార వేతనాల రద్దును వెంటనే ఉపసంహరించుకోవాలని మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎంఏ.రజాక్ డిమాండ్ చేశారు. ఎం.ఫిల్, పి.హెచ్‌డి చేసే మైనారిటీ పరిశోధనా విద్యార్థులకు మౌలానా ఆజాద్ పేరిట వచ్చే ఉపకార వేతనాలు విద్యార్థులకు ఎంతో తోడ్పడతాయని అన్నారు. ఉపకార వేతనాల రద్దును కేంద్ర ప్రభుత్వం బేషరతుగా ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఇంకా ఆయన మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం మైనారిటీ విద్యార్థుల పట్ల వివక్ష చూపిస్తున్నారని, మైనారిటీ విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. ఉపకార వేతనాల సహకారంతో లక్షలాది మంది పరిశోదక విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపకార వేతనాల రద్దును వెంటనే ఉపసంహరించుకోవాలని లేకుంటే విద్యార్థుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

## పెంబి ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**పెంబి,ప్రభాతవార్త :**
పెంబి మండల ప్రెస్‌క్లబ్ నూతన కార్యవరాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్ష/లుగా గుగ్లావత్ రెడ్డి, ఉపాధ్యాక్షులుగా తుమ్మ కృష్ణమోమన్, గౌరవ అధ్యక్షులుగా పెండల నరేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ఉపాధ్యాక్షులను సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెంబి మండల పాత్రికేయులు పాల్గొన్నారు.

# నిర్మల్ వార్త

## కొరివి కృష్ణస్వామి ముదిరాజ్‌కు ఘన నివాళులు

**- వర్థంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఈటెల రాజేంధర్**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**



హైదరాబాద్ నగర నిర్మాత కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ 55వ వర్థంతిని పురస్కరించుని సోమవారం రోజు ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. మాజీ మంత్రి, హుజురాబాద్‌ఎమ్మెల్యే ఈటెల రాజేంధర్ ముదిరాజ్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్‌లు కృష్ణస్వామి వర్థంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. కొరియ కృష్ణస్వామి బహుముఖ ప్రజ్ఞాశాలి అని, విద్యావేత్త, హైదరాబాద్ నగర నిర్మాతగా, మేయర్‌గా ముదిరాజ్ మహాసభ స్థాపకులుగా ముదిరాజ్ అభివృద్ధి కోసం విశేషంగా కృషిచేశారని కొనియాడారు. ముదిరాజ్‌ల చిరకాల వాంఛ బిసి డి నుంచి బిసి ఎ రిజర్వేషన్ సాధించాలని, జనాభా దామాషా ప్రకారం రాజకీయ ప్రాతినిథ్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొరివి కృష్ణస్వామి సేవా సమితి అధ్యక్షుడు పిట్ల నాగేష్ ముదిరాజ్, ముదిరాజ్ విద్యాసంఘం రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మిగారి ఆంజనేయులు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ఉమేష్ ముదిరాజ్, రీసెర్చ్ కాలర్ ఉస్మానియా యూనివర్సిటి రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద నాగేష్ ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అందె బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## గల్లీలో ఉన్న మన స్లేట్ హైస్కూల్ పేరు డిల్లీలో మారుమోగాలి

**జన్నారం, ప్రభాతవార్త :**




స్లేట్ హైస్కూల్ వ్యవస్థాపక అధ్యక్షులు ఏనుగు సుభాష్‌రెడ్డి 2003 లో స్కూల్ బ్యానర్ ప్రారంభోత్సవంలో మాట్లాడిన మాట ఇది. ఈ మాట 19 సంవత్సరాల తరువాత తన కలను సాకారం చేసి నిరూపించారు. తన మనవడు తోటి స్లేట్ స్కూల్ విద్యార్థులు యూత్ క్రికెట్ ఫెడరేషన్ నిర్వహిస్తున్న ఆల్ ఇండియా నేషనల్ చాంపియన్‌షిప్ క్రికెట్ పోటీలలో తెలంగాణ రాష్ట్రం తరపున స్లేట్ స్కూల్ నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారరు. ఈ పోటీలు డిసెంబర్ 24 నుండి 29 వరకు జరుగుతాయని స్లేట్ స్కూల్ ప్రిన్సిపల్ తెలిపారు. ఎంపికైన ఈ నలుగురు విద్యార్థుల్లో ఒకరు స్లేట్ స్కూల్ ప్రిన్సిపాల్ ఏనుగు శ్రీకాంత్‌రెడ్డి కుమారుడు, ఏనుగు సుప్రీత్‌రెడ్డి, ఎం.చందు (10వ), ఎల్. నవీన్ నాయక్ (9వ), టి. సన్నిహిత్ (7వ) లు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి విద్యార్థులను అభినందించారు. ఇంకా ఆయన మాట్లాడుతూ... మా నాన్న కలను సాకారం చేయడం కోసం 19 సంవత్సరాలు నుండి శ్రమ పడ్డామని ఆ కల ఈ రోజు సాకారం అయినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. అలాగే విద్యార్థులకు తగిన సలహాలు ఇచ్చి ఈ పోటీల్లో రాణించడానికి సాయశక్తుల కృషి చేస్తామని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి పథకం సకాలంలో

## ... టీపీసీసీ సభ్యుడు డాక్టర్ గణేష్

**జైనూర్,ప్రభాతవార్త :**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతీ పథకం సకాలంలో అందిస్తామని టీపీసీసీ సభ్యుడు ఆసిఫాబాద్ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ గణేష్ అన్నారు. సోమవారం జైనూర్ మండలంలోని జెండగూడ, పనాపాటర్ గ్రామ పంచాయతీలలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలు, రైతులకు కష్టాలు తెలుసుకోకుండా నిత్యవసర వస్తువులకు ధరలు పెంచి కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఇబ్బందులకు గురిచేస్తోందని మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం మాయమాటలతో మభ్యపెడుతుందని నేటికి ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇందిర్మ ఇల్లులే ఉన్నాయని పేర్కొన్నారు. ఇప్పటికి ఈ గ్రామీణ ప్రాంతాల్లో ఏ ఒక్క పేద కుటుంబానికి టీఆర్ఎస్ ప్రభుత్వం ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవంటూ ఎద్దేవా చేశారు. పోడు రైతులకు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హక్కు పత్రానలు సైతం లెక్క చేయకుండా ఈ ప్రభుత్వం భేకాతరు చేస్తూ అటవీ అధికారులచే ప్లాంటేషన్ పేరిట స్వాధీన పరుకుంటూ రైతులకు తీరని అన్యాయం చేస్తున్నారంటూ గుర్తు చేశారు. రైతులకు హక్కు పత్రాలు వరంగల్‌లో జరిగిన రైతు డిక్లెరేషన్ సభలో ప్రతిపాదించామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతీ పథకం రైతులకు సకాలంలో అందజేస్తుందని వచ్చే ఎన్నికల్లో కార్యకర్తలు అందరూ ప్రజలకు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన పథకాలను రానున్న రోజులోలన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే పథకాలను ప్రతీది ప్రజలకు అర్థం అయ్యేలా చెప్తూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేలా ప్రతీ ఒక్క కార్యకర్త సైనికునిగా పనిచేయాలంటూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు షేక్ ముఖిద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఫీక్, యువ నాయకులు తోఫిక్, ఇస్లాం, కోటేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అన్ని వర్గాల అభ్యున్నతి ప్రభుత్వ లక్ష్యం

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :**

అన్ని వర్గాల అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని జడ్పి చైర్మన్ కోవలక్ష్మి, జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, ఎమ్మెల్యే ఆత్రం సక్కు పేర్కొన్నారు సోమవారం జిల్లా కేంద్రంలోని జన్కాపూర్ చర్చిలో ప్రభుత్వ ఆదేశాల మేరకు క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని క్రైస్తవులకు దుప్పట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతసామరస్యంతో ప్రజలంతా స్నేహ భావంతో కలిసి సమిష్టింగా జిల్లా అభివృద్ధికి కృషిచేయాలన్నారు. ప్రజలంతా కలిసి మెలిసి జీవించాలని అన్నారు. ప్రతీ నియోజకవర్గఆనికి 1వేయి కుటుంబాలకు దుస్తులు పంపిణి కార్యక్రమలో భాగంగా జిల్లాలోని 2 నియోజకవర్గాలలో 2 వేల కుటుంబాలకు దుస్తులు పంపిణి చేయడంతో పాటు క్రైస్తవులకు విందు భోజనం కొరకు రెండు నియోజకవర్గాలకు 2 లక్షల రూపాయల చొప్పున ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందన్నారు. పట్టణంలోని క్రైస్తవుల కొరకు స్మశాన వాటికకు స్థలం కేటాయించేందుకు చర్యలు చేపట్టం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగేశ్వర్‌రావు, ఫ్యాక్స్ చైర్మన్ అలీబిన్ అహ్మద్, తహసీల్దార్ రాంమోహన్, చర్చి ఫాదర్, రజరత్నం సంబంధిత శాఖ అధికారులు, పాల్గొన్నారు.



## ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**

సెస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలో బీఆర్ఎస్ అభ్యర్థి సందుపట్ల అంజిరెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ జనగామ శరత్‌రావు, రైతుబంధు మండల అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్‌రావు, బీఆర్ఎస్ అభ్యర్థి సందుపట్ల అంజిరెడ్డితో కలిసి సెస్ ఎన్నికలలో బకెట్ గుర్తుపై ఓటువేసి బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని ఓటర్లను కోరారు. బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అంజిరెడ్డిని గెలిపిస్తే విద్యుత్ వినియోగదారుల ఇబ్బందులను ఎప్పటికప్పుడు మా దృష్టికి సెస్ చైర్మన్ దృష్టికి అవసరమైతే మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి సత్వర పరిష్కారం చూపించే



## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వము అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరూ సద్వినియం చేసుకోవాలని డిఆర్‌డిఓ సురేందర్ పేర్కొన్నారు. సోమవారం ఆసిఫాబాద్ మండలంలోని అడ గ్రామ పంచాయతీ పరిధిలో ఎస్‌హెచ్‌జి సభ్యురాలు అమృత పీఎంఈజీపి యూనియన్ బ్యాంక్, ఎస్‌హెచ్‌సి ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసుకున్న నూతన పిండి గిర్ని, కిరాణాదుకాణంను డీఆర్‌డిఓ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి, సెక్రటరి స్రవంతి, బాబురావ్, డీపిఎం రామకృష్ణ, ఎస్‌బిఐ మేనేజర్ డీసిఎం సారయ్య, ఏపీఎం శ్రీనివాస్, సీసీలు సుదాచంద్, రమేష్, భీమ్‌రావు, అకౌంటెంట్ కరుణ, వీఓఏలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## నిరుధులు మంజూరు చేయాలి

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :** గ్రామ అభివృద్దికి నిధులు మంజూరు చేయాలని పలువురు ఎమ్మెల్యే ఆత్రం సక్కును కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆసిఫాబాద్ మండలం చోర్‌పల్లి గ్రామానికి చెందిన ్రజలు నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెలేయకు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో అంబేద్కర్ భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరినట్లు ప్రజలు తెలిపారు. దీనికి ఎమ్మెల్యే స్పందిచి నిధులు మంజూరు అయ్యేలా కృషిచేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో చోర్‌పల్లి గ్రామస్థులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## మైనార్టీ సబ్సీసడి రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :**

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని మైనార్టీలు తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ అందిస్తున్న సబ్సీడి రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఆశాఖ జిల్లా అధికారి ఎస్‌కె మహమూద్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2022-23కు గాను జిల్లాలోని ముస్లింలు, సిక్కులు, పార్టీలు, బౌద్ధులు జైనులకు సబ్సీడి ద్వారా ఆర్థిక సహాయం అందించడం కోసం అర్హులైన వారి నుండి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. దీనికి గాను దరఖాస్తు దారులు మైనారిటి కమ్యూనిటికి చెందిన వారై ఉండాలని, వయస్సు 21 నుండి 55 ఏళ్ల ఉండాలని కుటుంబ వార్షిక ఆదాయం లక్ష 50 వేల నుండి రెండు లక్షల మధ్యలో ఉండాలని, అదే విధంగా ఆధార్ కార్డు, తెల్ల రేషన్ కార్డు వివరాలను ఈనెల 19 నుండి వచ్చే నెల 5 వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్నప్పుడు పొందుపరచాలని తెలిపారు. అదే విధంగా ఆఫ్‌లైన్‌లో దరఖాస్తులు తీసుకోబడవని దరఖాస్తుదారులు గమనించాని మరింత సమాచారం కోసం 8500723745లో సంప్రదించాలని తెలిపారు.

## షీటీం సేవలపై అవగాహన

**కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :**

మహిళల రక్షణ కోసమే షీటీం ఏర్పాటు చేయడం జరిగిందని, షీటీం సేవలను సద్వినియోగం చేసుకోవాలని షీటీం ఇంచార్జి ఏఆర్ ఎస్ఐ శ్రీనివాస్




అన్నారు. కుమ్రం భీం జిల్లా ఎస్పి కె. సురేష్‌కుమార్, అడిషనల్ ఎస్పి (అడ్మిన్) అచ్చేశ్వర్‌రావు ఆదేశాల మేరకు షీటీం, అహ్తు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా సోమవారం కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ కోయవాగు, నామానగర్ గ్రామాల్లో యువజన సంఘాల యువకులకు, ప్రజలకు షీటీం పనితీరు. మహిళల అక్రమ రవాణా, మహిళల హెల్ప్‌డెస్క్, బాల కార్మికులు, బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, సోషన్ మీడియా వేధింపులు, లింగ సమానత్వం, తదితర వాటి గురించి వివరించారు. మహిళలు అత్యవసర సమయాల్లో 100కు డయల్ చేయాలని షీటీం నెం.9346987215 కాల్ చేయాలన్నారు. మహిళల భద్రతకే షీటీం పనిచేస్తుందని షీటీం సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో షీటీం కానిస్టేబుల్‌లు రమా, సునిత, అహ్తు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన పెంబి మండల నాయకులు

**పెంబి,ప్రభాతవార్త :**

ఖానాపూర్ ఎమ్మెల్యే అజ్మీరా రేఖ శ్యామ్‌నాయక్ జన్మదిన వేడుకలు సోమవారం ఖానాపూర్‌లోని ఆమె నివాసంలో బీఆర్ఎస్ కార్యకర్తలు వేడుకలను ఘనంగా నిర్వహించారు. దీనికి పెంబి మండల బీఆర్ఎస్ నాయకులు పాల్గొని ఎమ్మెల్యే రేఖ నాయక్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సల్ల నరేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ పుప్పాల లక్ష్మి శంకర్, ఎస్‌టి సెల్ మండల అధ్యక్షులు కూన్సత్ విలాస్, కోఆప్షన్ అబ్దుల్ మతీన్, మాజీ ఎంపిటిసి అరె రాజేందర్, సొంగు పటేల్, పలు గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు, పాల్గొన్నారు.



### ఎన్‌టిపిసి రిటైర్డ్ మేనేజర్

# బీఎస్పీలో చేరిక

### - సెస్ డైరెక్టర్‌గా పోటీ చేస్తున్న రిటైర్డ్ మేనేజర్

### గుగులోత్ హరిలాల్

సిరిసిల్ల, ప్రభాతవార్త :




బహుజన సమాజ్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం వీర్నపల్లి మండల సెస్ డైరెక్టర్‌గా ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన గుగులోతు హరిలాల్ రిటైర్డ్ ఎన్‌టిపిసి మేనేజర్ బీఎసీ పార్టీలో చేరారు. బీఎస్పీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అంకని భాను కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుగులోత్ హరిలాల్ ఎన్‌టిపిసిలో వివిధ హోదాల్లో పనిచేసి చివరగా మేనేజర్‌గా రిటైర అయిన వ్యక్తి అని, కరెంటు సమస్యలపై పూర్తి అవగాహన ఉందని, రైతులకు ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా తీర్చగలిగే శక్తి సామర్థ్యాలు కలిగిన వ్యక్తి అని, ఇలాంటి వ్యక్తిని గెలిపించుకోవడం మన బాధ్యత అన్నారు. హరిలాల్ మాట్లాడుతూ సెస్ ఎన్నికల్లో గెలుపు కోసం అహర్నిశలు కృషిచేస్తానని గెలిచినా ఓడినా పార్టీలోనే ఉంటూ పార్టీ కోసం పాటుపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మ్యాకల మునీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వరదవెల్లి స్వామిగౌడ్, వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి బొడ్డు మహేందర్, వీర్నపల్లి ఉపాధ్యక్షులు అనిల్, రాజ ఎల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి గజ్జెల ప్రశాంత్, సెక్టార్ అధ్యక్షులు కన్నం జనార్ధన్, గుంటుక తిరుపతి, సతీష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంగిలో సెల్ టవర్లను నిర్మించాలి

### ఆదివాసీ సేనా జిల్లా అధ్యక్షులు గణపతి

తిర్యాని,ప్రభాతవార్త;



తిర్యాని మండలంలో మంజూరు అయిన బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్లను వెంటనే నిర్మించాలని ఆదివాసీ సేనా జిల్లా అధ్యక్షులు కోట్నాక గణపతి కోరారు. సోమవారం తిర్యాని మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని ఉమ్మడి మంగి పంచాయితీలో సెల్ సిగ్నల్స్ లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. 102,108 లాంటి అత్యవసర సేవలు పోందాలంటే అవస్థలు తప్పడంలేదన్నారు. అలాగే ప్రతి నెల పెన్షన్‌లను తీసుకోవడానికి లబ్దిదారులు మండల కేంద్రానికి రావాల్సి ఉంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సంబధిత అధికారులు స్పందించి వెంటనే ఉమ్మడి మంగి పంచాయితీలో మంజూరయిన బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్లను నిర్మించి సెల్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చి ప్రజల ఇబ్బందులను తొలగించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మంగి ఆదివాసీ సేన అధ్యక్షులు మడావి రాజు, రాయి సిడాం మహదు, తొడసం భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో క్రిస్టమస్ కానుకల పంపిణీ

మల్యాల, ప్రభాత వార్త:

క్రిస్మస్ పండుగ పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా అందజేస్తున్న క్రిస్మస్ కానుకలను మంగళవారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆధ్వర్యంలో పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు మల్యాల మండలం తహశీల్దార్ సుజాత తెలిపారు. ఈ సందర్భంగా గంగాధరలోని విఎస్ ఫంక్షన్ హాల్‌లో మండలానికి చెందిన క్రిస్మస్ సోదరులకు కానుకల పంపిణీ కార్యక్రమం ఉదయం 11 గంటలకు ఏర్పాటు చేసినట్లు క్రిస్మస్ సోదరులు మండలంలోని ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని తశీహిల్దార్ కోరారు.

## మధ్యాహ్న భోజనంలో కోడిగుడ్డు పెట్టం

ముస్తాబాద్, ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల మధ్యాహ్న భోజన వంట కార్మికుల నాయకురాళ్ళు మండల కేంద్రంలోని మండల వనరుల కేంద్రం వద్దకు చేరుకొని విద్యార్థులకు కోడిగుడ్డు అందిచబోమని వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోడిగుడ్డు ధర అమాంతం పెరిగినందున మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు కోడిగుడ్డును అందించడం నిలిపివేస్తున్నట్లు తెలిపారు. మార్కెట్లో ఒక్క గుడ్డు ధర ఏడు రూపాయలు ఉండగా ప్రభుత్వం అయిదు రూపాయలు మాత్రమే కార్మికులకు చెల్లిస్తుందని అది గిట్టుబాటు కాకున్నా సేవా దృకృథంతో ఇన్నాళ్ళు విద్యార్థులకు వండి పెట్టామని జూన్ నుండి ఇప్పటి వరకూ తొమ్మిది, పదవ తరగతి విద్యార్థులకు అందించిన కోడిగుడ్డుల బిల్లులు రాలేదని ప్రభుత్వం కోడిగుడ్డు ధర పెంచితే లేదా కోడిగుడ్డు ధర తగ్గితే తప్ప విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో కోడిగుడ్డును అందించలేమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జి.సంతోషి, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

### చిన్న ముల్కనూర్ గ్రామస్థులంతా

## చేయి చేయి కలిపారు

### సీసీ కెమెరాలకై, పోలీస్ శాఖకు 1,32,000 అందించారు

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామస్థులంతా చేయి చేయి కలిపి, పోలీస్ శాఖ ఎస్సై దాస సుధాకర్ సూచనల మేరకు గ్రామంలో 16సీసీ కెమెరాల ఏర్పాటు నిమిత్తం రూపాయలు 1,32,000 కలెక్టు చేసి పోలీస్ శాఖకు సోమవారం రోజున అందజేశారు. ఇందులో ట్రాక్టర్స్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ: 30,000, గ్రామస్థులు ఇచ్చిన 1,02,000తో కలిపి మొత్తంగా 1,32,000 ఇచ్చి ఇతర గ్రామాలకు చిన్న ముల్కనూర్ గ్రామస్థులు ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకై ప్రతి ఒక్కరు ముందుకు రావాలని, పోలీస్ శాఖకు సహకరించి నేరాల నియంత్రణకు తోడ్పాటును అందించాలని, మండలంలో సీసీ కెమెరాలు వినియోగంలోకి రావడం వలన దొంగతనాల కేసుల్లో నిందితులను పట్టుకోవడం సులభతరం అయిందని ఎస్సై అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముప్పిడి వెంకటనర్సింహారెడ్డి, సీసీ కెమెరాల నిర్వాహకుడు మహేష్, గ్రామస్థులు ముప్పిడి దేవెందర్‌రెడ్డి, గుండ శ్రీనివాస్, సాంబారి బాబు, కయ్యం శ్రీనివాస్, మర్రి రాజ్‌కుమార్, బరిగెల బాబు, పోలీస్ స్టేషన్ సిబ్బంది రాజశేఖర్, ఒదయ్య, అహ్మద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఓబులాపూర్ విద్యార్థులకు గ్రామర్ పుస్తకాల పంపిణీ

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం ఓబులాపూర్ గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో ఇటీవల 6 నుండి 10 వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం అనుమతి పొందగా, ఇదే పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు శ్రీనివాస్ రూపొందించిన తెలుగు, ఇంగ్లీష్ గ్రామర్ బుక్కులను సోమవారం పాఠశాల విద్యార్థులకు సర్పంచ్ పొన్నం సరోజ మల్లేశం చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ..... పాఠశాలకు చెందిన విద్యార్థులు ఇంగ్లీష్ సరళంగా నేర్చుకునే విధంగా పట్టు సాధించేందుకు గాను స్వయంగా రచించిన సుమారు రూ. 18వేల విలువ గల గ్రామర్ పుస్తకాలను ఉచితంగా అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్య కమిటీ చైర్మన్ రాధా, ప్రధానోపాధ్యాయులు హనుమాన్, సాగర్‌తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కనకయ్య గెలుపుకు కృషి చేయాలి

### - జడ్పిటిసి నాగం కుమార్

చందుర్తి, ప్రభాతవార్త :



సెస్ డైరెక్టర్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పోటీ చేస్తున్న ఏనుగుల కనకయ్య గెలుపుకు కృషిచేయాలని చందుర్తి జడ్పిటిసి నాగం కుమార్ అన్నారు. కనకయ్యకు మద్దతుగా సనుగుల, జోగాపూర్, రామారావుపల్లి, కిష్టంపేట గ్రామాల్లో జడ్పిటిసి నాగం కుమార్, మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఎన్నికలలో తమకు మండల విద్యుత్ వినియోగదారుల మద్దతు ఇచ్చి గెలిపించాలని కోరారు. ఆయా గ్రామాలలో ఎలాంటి విద్యుత్ సమస్యలు ఉన్న తక్షణమే పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ప్రచార కార్యక్రమంలో జోగాపూర్ ఎంపిటిసి మ్యాకల గణేష్, మాజీ జడ్పీటీసీ పొద్దుపొడుపు లింగారెడ్డి, మాజీ సింగిల్విండో చైర్మన్ ముస్కు ముకుందరెడ్డి, మ్యాకల పర్శరాములు, బొంత సురేందర్‌రావు, ముద్దాల రాము, నాగరాజుగౌడ్, దబ్బెటి వెంకన్న, పోతరాజు ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## తిర్యానిలో హన్మండ్ల మల్లయ్య స్మారక క్రీడాపోటీలు

తిర్యాని,ప్రభాతవార్త;



తిర్యాని మాజీ జెడ్పిటీసీ హన్మండ్ల మల్లయ్య స్మారక క్రికెట్ క్రీడా పోటీలను సోమవారం తిర్యాని ఎంపిపి మర్సుకోల శ్రీదేవి, ఆసిఫాబాద్ మార్కెట్ కమిటి వైస్ ప్రసిడెంట్ హన్మండ్ల జగదీశ్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిర్యాని మండల అభివృద్ధికి హన్మండ్ల మల్లయ్య చేసిన సేవలు మరువలేనివన్నారు. ఆయన స్మారకార్థం మండల స్థాయి క్రికెట్ పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని ఆరోగ్యవంతమైన పోటీతో ఈ క్రీడలను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసి చంద్రశేఖర్, సర్పంచ్‌లు రుక్మిణి, గుణవంత్‌రావు, మడావి గోపాల్, ఎంపిటీసి బుర్ర రాజలక్ష్మి, నాయకులు చుంచు శ్రీనివాస్, బోమ్మగోని శంకర్ గౌడ్, ఆత్రం వినోద్, ముత్యం రాజయ్య, కిలిశెట్టి శంకర్, గాయేంగి మల్లేష్, తోట లచ్చన్న, కోర్వేత తిరుపతి, బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.

## టిబి వ్యాధీపై ఇంటింటి సర్వే నిర్వహించిన వైద్య ఆరోగ్య శాఖ

జమ్మికుంట, ప్రభాత వార్త:



జాతీయ క్షయ నిర్మూలన కార్యక్ర మంలో భాగంగా సెంట్రల్ టిబి డివిజన్ రాష్ట్రంలో ఎంపిక చేసిన కొన్ని ప్రాంతాలలో టిబి ఎస్ఎన్‌సి సర్వే జరుగుతంది. దీనిలో భాగంగా వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ధర్మారంను ఎంపిక చేసి జిల్లాలో, రాష్ట్రంలో టిబి తీవ్రత ఎలా ఉంది అని టిబి వ్యాధీ లక్షణాల గూర్చి 15 రోజుల పాటు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు. ఈ సర్వేలో టిబి లక్షణాలు ఉన్న వారి నుండి వారి ఇంటి వద్దనే తేమడ సేకరించి ఉచితంగా అత్యాధునిక సిబిఎన్ఏఏటి యంత్రం ద్వారా పరీక్షలు నిర్వహించి మందులు అందిస్తున్నారు. మందులు మింగే వారికి 6 నెలలు మందులతో పాటు పోషక ఆహారం నిమిత్తం వారి బ్యాంక్ ఖాతాలో నిక్షయ్ పోషణ యోజన ద్వారా ప్రభుత్వం నెలకు రూ. 500 జమ చేస్తున్నారు. ఈ సర్వేలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తులసీదాస్, సిహెచ్‌ఓ శంకర్ రెడ్డి, సూపర్‌వైజర్ అరుణ, టిబి సూపర్‌వైజర్ దేవేందర్ రెడ్డి, ఏఎన్ఎం సరళ, ఆశ, గీత, సర్వే వాలంటీర్స్ మోహన్, సంధ్య పాల్గొన్నారు.

# ప్రజావాణి ఆర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి





**- బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి**
**- రెవెన్యూ భూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి**
**- జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రజావాణిలో ప్రజల నుండి స్వీకరించిన ఆర్జీలు,ధరఖాస్తులకు సత్వర పరిష్కారం చూపాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్లు మంద మకరంద్,బిఎస్ లతలతో కలిసి హాజరై ప్రజల నుండి ఆర్జీలు, ఫిర్యాదులు స్వీకరించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై సంబంధిత శాఖల అధికారులు ధరఖాస్తులను పరిశీలించి,బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలన్నారు.పెండింగ్‌లో ఉన్న ఆర్జీలపై అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అన్నారు. రెవెన్యూ, భూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కారం చూపాలని ఆదేశించారు. కాగా ప్రజావాణికి సోమవారం మొత్తం 24 ఫిర్యాదులు, వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, పర్యవేక్షకులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్‌లు వి.లక్ష్మినారాయణ, కుమార్ దీపక్‌లతో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 72 దరఖాస్తులు రాగా, అందులో రెవెన్యూ శాఖకు సంబంధించినవి 55 దరఖాస్తులు, మిగతా శాఖలవి 17 దరఖాస్తులు ఉన్నాయని తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తదితరులున్నారు.

# పంచాయతీ భవనాల నిర్మాణానికి రూ.8.80 కోట్లు

**- పల్లెలో పంచాయతీల్లో తీరనున్న కష్టాలు**
**- శిథిలావస్థలకు చేరిన భవనాలకు మహార్ధశ - హార్షం వ్యక్తం చేస్తున్న సర్పంచ్‌లు**

**కోనరావుపేట,ప్రభాతవార్త:** కోన్నేళ్లుగా అరకొర వసతులు, శిథిలావస్థకు చేరుకున్న గ్రామ పంచాయతీ భవనాల్లో బిక్కు బిక్కు మంటూ పాలనను సాగిస్తున్నారు. ఎన్నిసార్లు పంచాయతీల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని సర్పంచ్‌లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకవెళ్లిన పట్టించుకోలేదు. దీంతో ప్రజలకు పూర్తి స్థాయిలో సేవలందించేందుకు అధికారులు, సర్పంచ్‌లు నానా తంటాలు పడ్డారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినంకా కొత్త గ్రామ పంచాయతీలు ఏర్పడగా, తండాలను గ్రామ పంచాయతీలు చేసింది. కానీ ఆ గ్రామాల్లో కొత్త గ్రామపంచాయతీల నిర్మాణాలకు నిధులకు కేటాయించలేదు. దీంతో తండాల్లో సర్పంచ్‌ల ఇంటిలో, సంఘ భవనాలు, పాఠశాలల్లో గ్రామ పంచాయతీల నిర్వహణ చేపట్టారు. గ్రామాల్లో పంచాయతీ పక్కా గ్రామ పంచాయతీ భవనాలు ఉంటేనే ప్రజలకు మెరుగైనా సేవలందించగలమని ఎమ్మెల్యే డాక్టర్ చెన్నమనేని రమేష్‌బాబు ప్రభుత్వ దృష్టికి తీసుకవెళ్లారు. స్పందించిన ప్రభుత్వం నూతన పంచాయతీ నిర్మాణాలకు నియోజకవర్గంకు రూ.8.80 కోట్ల నిధులను కేటాయించింది. అందులో కోనరావుపేట మండలంలో అజ్మీర తండా, ధర్మారం, గొల్లపల్లి(వట్టిమల్ల) గొల్లపల్లి(కొలనూర్) గోవిందరావుపేట తండా,జై సేవాలాల్ భూక్యరెడ్డి తండా, కమ్మరిపేట తండా, కొలనూర్, కొండాపూర్, మరిమడ్ల, నాగారం, పల్లిమక్త, సుద్దాల, వట్టిమల్ల గ్రామాల్లో నూతన గ్రామ పంచాయతీ నిర్మాణాలకు నిధులు మంజూరు చేసింది. ఏళ్లుగా నిధుల కోసం ఎదురు చూస్తున్న సర్పంచ్‌లు నిధుల మంజూరు కావడంతో హార్షం వ్యక్తం చేస్తున్నారు. మంజూరైనా నిధులతో వెంటనే పనులు ప్రారంభించేందుకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ఏది ఏమైనా తెలంగాణ ప్రభుత్వం గ్రామాల్లో నెలకొన్న సమస్యలను దృష్టిలో పెట్టుకోని పంచాయతీల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయడంపై స్థానికులు సైతం హార్షం వ్యక్తం చేస్తున్నారు.

### పల్లెల సమగ్ర అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి

**- డాక్టర్ చెన్నమనేని రమేష్‌బాబు, ఎమ్మెల్యే వేములవాడ**



పల్లెలో సమగ్ర అభివృద్ధి పైనా ప్రత్యేక దృష్టి సారించాం. అందులో భాగంగా గ్రామపంచాయతీలు నూతనంగా నిర్మించేందుకు నిధులు మంజూరు చేశాం. అదేవిధంగా గ్రామాల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం నివేధికలు పంపించాం. సీఎం కేసీఆర్ పాలనలో పల్లెల అభివృద్ధి కోసం పాటుపడుతున్నారు. గతంలో ఎన్నడూలేని విధంగా పల్లెలన్ని అభివృద్ధి చెందాయని అన్నారు. ఇంటింటికి మిషన్ భగీరథ నీళ్లు, పల్లె ప్రకృతి వనాలు,వైకుంఠధామాలు నిర్మాణాలు చేపట్టడం జరిగింది. భవిష్యత్తులో మరింతా అభివృద్ధి చేస్తాం.



### ఎమ్మెల్యే రమేష్‌బాబుతోనే అభివృద్ధి

**- మల్యాల దేవయ్య, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కోనరావుపేట**



మండలం కేవలం ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబుతోనే సాధ్యమవుతుంది. నిరంతరం ప్రజల సంక్షేమం కోసం పని చేసి, అభివృద్ధి కోసం పాటుపడుతున్నాడు. అందులో భాగంగా మండలంలో నూతన భవన గ్రామ పంచాయతీ నిర్మాణాలకు నిధులు మంజూరు చేశారు. కొత్త గ్రామ పంచాయతీల నిర్మాణంతో గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరం అవుతాయి. ప్రజల కోసం పని చేసే ఎమ్మెల్యే రమేష్‌బాబుకు మండల ప్రజలకు రుణపడి ఉన్నారు.

### పంచాయతీ భవనాలకు నిధులకు ఎమ్మెల్యే కృషి

**- గోపు పర్శయ్య, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కోనరావుపేట**



నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు డాక్టర్ చెన్నమనేని రమేష్‌బాబు కృషి చేశారు. వారి పాలనలోనే మండలంలో అభివృద్ధి వైపు పయనిస్తుంది. పాత భవనాల్లో ఇబ్బందులు పడుతూ సర్పంచ్‌లం పాలన సాగించాం. తమ కష్టాలను చూసిన రమేష్‌బాబు నిధుల విషయమై ప్రభుత్వం దృష్టికి తీసుకపోయి, పంచాయతీ భవనాలకు కోసం నిధులు మంజూరు చేయించారు. ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తిగా మండలాభివృద్ధికి పాటుపడుతున్నాడు. నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే రమేష్‌బాబుకు సర్పంచ్‌ల పక్షాన కృతజ్ఞతలు.

## ప్రజావాణికి 126 దరఖాస్తులు

**- ఇంచార్జ్ కలెక్టర్ గరిమా అగర్వాల్**



**కరీంనగర్,ప్రభాతవార్త:** ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు.సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అర్జీదారుల నుంచి 126 దరఖాస్తులను ఆమె స్వీకరించినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి సమస్యల పరిష్కారం కోసం పెట్టుకున్న అర్జీలకు అధికారులు ప్రాధాన్యం ఇచ్చి,వెంటనే పరిష్కరించే దిశగా కృషిచేయాలని పేర్కొన్నారు.ప్రజావాణిలో మున్సిపల్ కార్పోరేషన్ కరీంనగర్ కార్యాలయానికి 11 దరఖాస్తులు,జిల్లా పంచాయితి అధికారి కార్యాలయానికి 14,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి 3,కమీషనర్ ఆఫ్ పోలీస్ 7,ఆర్డిఓ 5,జిల్లా సంక్షేమ అధికారి 5,తహసీల్దార్ కరీంనగర్ రూరల్ కార్యాలయానికి 5,తహసీల్దార్ కొత్తపల్లి 5,వారధి సొసైటీ కరీంనగర్‌కు 9 దరఖాస్తులు రాగా మిగిలిన శాఖలకు సంబంధించి 62, మొత్తం 126 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ జి.వి.శ్యాంప్రసాద్ లాల్,ట్రైని కలెక్టర్ లెనిన్, ఆర్డిఓ ఆనంద్ కుమార్, మున్సిపల్ కమీషనర్ సేవా ఇస్లావత్, కలెక్టరేట్ ఏఓ నారాయణ స్వామి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పరిపాలన సౌలభ్యం కోసమే నూతన గ్రామ పంచాయతీ భవనాలు

**- జగిత్యాల నియోజకవర్గానికి 10 కోట్ల నిధులతో**
**- 40 కొత్త గ్రామ పంచాయతీ భవనాలు మంజూరు**
**- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** పరిపాలన సౌలభ్యం కొరకే నూతన గ్రామ పంచాయతీలకు భవనాలు నిర్మిస్తున్నామని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ పేర్కొన్నారు.మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సోమవారం కలిసి ధన్యవాదాలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్. పంచాయతీ రాజ్ మంత్రి దయాకర్ రావును వారి కార్యాలయంలో కలువగా 40 నూతన గ్రామ పంచాయతీ భవనాలు మంజూరు ప్రొసీడింగ్స్‌ను అందజేయగా ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ ధన్యవాదాలు తెలిపారు.జగిత్యాల నియోజకవర్గం సంబంధించి కొత్తగా ఏర్పడ్డ గ్రామ పంచాయతీలకు, శిథిలావస్తలో ఉన్న పాత గ్రామ పంచాయతీలకు దాదాపు 10 కోట్ల రూపాలయలను మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి దయాకర్‌రావుకు, ముఖ్యమంత్రి కెసిఆర్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.నూతన గ్రామ పంచాయతీ భవనాలు ప్రజలకు పరిపాలన సౌలభ్యం కోసం చాలా గొప్పగా ఉపయోగపడుతాయని ,ఇదివరకు చిన్న గ్రామ పంచాయతీలకు నూతన గ్రామ పంచాయతీ భవనాలు మంజూరు అయ్యాయని వాటిని ప్రారంభించుకున్నామని అన్నారు.